సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

మంగళవారం • 15 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 171 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/



భోగభాగ్యాల బోగీ

న్యూస్‌లీడర్, విశాఖపట్నం : విశాఖ జిల్లాలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. పాయకరావు పేటలో తెల్లవారుజామున భోగిమంటలు వేశారు. వీధులన్నీ భోగిమంటలతో కళకళలాడాయి. విశాఖ నగరంలో జనం భోగిమంటలు వేసి సంబరాలు చేసుకున్నారు. ొవజామునే ప్రజలు వేకువజామున భోగి మంటలు వేశారు. యువత కేరింతలు కొడుతూ సందడి చేశారు. తమ కష్టాలు, బాధల్ని అగ్ని దేవుడికి ఆహుతి చేస్తూ సుఖసంతోషాలు ఇమ్మంటూ భోగి మంటల చుట్టూ తిరుగుతూ తమ ఆనందాల్ని పంచుకున్నారు తెలుగు రాష్ట్రాల్లో భోగి పండుగ వైభవంగా జరుపుకుంటున్నారు. పట్టణాలు, గ్రామాలు తేడా లేకుండా భోగిమంటలలో, రంగురంగుల ముగ్గులతో కళకళలాడుతున్నాయి. తెల్లవారుజామునే పిల్లలు, పెద్దలు, మహిళలు వీధుల్లోకి వచ్చి భోగిమంటలు వేసి వేడుక చేసుకున్నారు. తెలంగాణలో భోగి సంబరాలు సందడిగా సాగుతున్నాయి. హైదరాబాద్‌లో తెల్లవారు జామున భోగిమంటలు వేసి సందడి చేశారు నగరవాసులు. పాతవస్తువులను భోగిమంటల్లో వేసి కష్టాలు కూడా ఆ మంటల్లో కాలిపోవాలని , అన్నీ శుభాలే కలగాలని ఆకాంక్షించారు. గ్రామాల్లోనూ భోగి శోభ సంతరించుకుంది. చిత్తూరు జిల్లా నగిరిలో వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే రోజా కుటుంబసభ్యులతో కలసి తన నివాసంలో భోగి మంటలు వేశారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతి సంక్రాంతి శోభను సంతరించుకుంది. తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా భోగి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాకినాడ, రాజమండ్రి, అమలాపురంలో మిగతా 2లో

కోడి 'బరి' తెగిస్తున్నారు



తెలుగు లోగిళ్లలో జోరుగా కోడి పందేళ్లు
రెండు వేల కోట్లతో బరిలోకి

ప్రత్యేక ప్రతినిధి

గోదావరి జిల్లాలలో కోడి పుంజులు సై అంటున్నాయి. పందేం కోళ్లు రెచ్చిపోతున్నాయి. సంప్రదాయానికి ప్రతీకగా సాగే ఈ పోటీలు సంక్రాంతికి ప్రతీ ఏటా సాగనున్నాయి. సంక్రాంతి అంటేనే కోడి పందేలు అన్నట్లుగా పర్యాయపదంగా మారిపోయిన నేపథ్యంలో ఎన్నికల ఏడాదిలో మరింత జోరుగా బరులు ఏర్పాటుచేసి మరీ పందేలకు దిగుతున్నారు. ఎన్నికల ఏడాది రాజకీయ పుంజులు బరిలోకి దిగుతున్నాయి. ప్రతీ ఏటా సంక్రాంతి పండుగకు నిబంధనలను బేఖాతర్ చేస్తూ భారీగా కోడి పందేలు నిర్వహించటం రాష్ట్రంలో సర్వ సాధారణం. ఈ ఏడాది ఎన్నికలు కూడా ఉండడంతో ప్రత్యేకంగా రాజకీయ నేతలే సొంత ఖర్చులు భరించి మరీ పందేలు నిర్వహిస్తున్నారు. దాంతో, కోస్తాంధ్రాలో కోడిపందాలు దుమ్మురేపుతున్నాయి. కృష్ణాజిల్లా, గుడివాడ నియోజకవర్గం, గుడ్లవల్లేరులో భారీ స్థాయిలో కోడిపందాలు నిర్వహిస్తు న్నారు. కోళ్ల కాళ్లకు కత్తులు కట్టి బరిలోకి దింపుతున్నారు. భారీగా పందాలు కాస్తున్నారు. గుడివాడ నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాసరావు, గుడ్లవల్లేరులో కోడిపందాలను ప్రారంభించారు. కోనసీమలో కోడి పందాలు ప్రారంభమ య్యాయి. గోదావరి జిల్లాల్లో వందల సంఖ్యలో పందెం బరులను సిద్ధం చేశారు. రూ.కోట్లలో గుండాట, పేకాట జూదాలు కొనసాగుతున్నాయి. పోలీసు హెచ్చరికలు బేఖాతరు చేస్తూ కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. ఇదిలా ఉండగా రెవెన్యూ, పోలీస్ అధికారులు పందెం బరుల వైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది ఇక, తెలంగాణ ప్రాంతం నుండి ఓ మంత్రి స్వయంగా ఈ పందేలు చూడటానికి వస్తున్నారంటేనే దాని విశిష్టత చెప్పనవసరంలేదు. ఈసారి పందేల వెల దాదాపు రెండు వేల కోట్ల వరకు ఉంటుదని అంచనా. దాంతో, పందేలు మంచి జోరు మీద ఉన్నాయి.. ఈసారి గోదావరి జిల్లాలతో పాటుగా కృష్ణా జిల్లా అంపాపురంలో వినూత్నంగా కోడిపందేలు నిర్వహిస్తున్నారు. మొత్తం ఐదు పందేల్లో వరుసగా మూడు పందేలు గెలిచిన వారికి బుల్లెట్‌లను బహుమతిగా ప్రకటించారు. కోడి పందేలను సంకాంత్రి మూడు రోజులూ వీటిని భారీగా నిర్వహించడానికి రాష్ట్రంలో పలుచోట్ల బరులు సిద్ధం చేశారు. సోమవారం నుంచే కోడి



పందేల జాతరకు తెరలేచింది. ఉభయగోదావరితోపాటు కృష్ణా జిల్లాలోనూ ఈ సందడి తారస్థాయికి చేరింది. అయితే పశ్చిమగోదావరి జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో కోడిపందేల కోసం చేస్తున్న ఏర్పాట్లను పోలీసులు అడ్డుకున్నారు. చదును చేసిన నేలను ట్రా క్టర్లతో దున్నేయించారు. అయితే ఎన్నికల ఏడాది కావడంతో చాలాచోట్ల పందేల నిర్వహణను నాయకులు ప్ర తిష్ఠగా తీసుకుంటున్నారు. కృష్ణాజిల్లాలో ముడుపులను ముందుగానే ముట్టజెప్పి మూడురోజుల సందడికి లైన్‌క్లియర్ చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో...ఏపిలోని రాజకీయ నాయకులు కోడి పందేలను సైతం ప్రతిష్మాత్మకం తీసుకున్నారు. గోదావరి జిల్లాలకు చెందిన కొందరు నేతలు తెలంగాణలోని రాజకీయ ప్రముఖులను ఈ పందేలకు ఆహ్వానించారు. భోగి ముందు రోజే ఆదివారం మధ్యాహానికి 70 కార్లల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన వారు వచ్చారు. గడచిన ఏడాది రూ.5కోట్ల మేరకు పందేలు జరిగాయని సమాచారం. ఉభయ గోదావరి జిల్లా ల్లో 250 గ్రామాల్లో పోటీలకు బరులు గీశారు. కోడికి కత్తి కట్టేవారిని సిద్ధం చేసారు. ఒక్క హైదరాబాద్ నుంచే సుమారు 20 వేల మందికిపైగా జిల్లాకు చేరుకున్నట్టు సమాచారం. తూర్పు గోదావరి జిల్లాలోని కోనసీమ లో 50కి పైగా బరులు సిద్ధం చేశారు. అమలాపురం రూరల్ మండలం సమనసలో పందేల కోసం వేసిన టెంట్లను పోలీసులు మిగతా 2లో

నాపై దుష్ప్రచారం

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి... హైదరాబాద్ పోలీసులకు షర్మిల ఫిర్యాదు



హైదరాబాద్: సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అంజనీకుమార్‌కు ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోదరి షర్మిళ దంపతులు ఫిర్యాదు చేశారు. తమపైనా, తమ కుటుంబసభ్యులపైనా అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్న పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. షర్మిళ, అనిల్‌కుమార్, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల, వాసిరెడ్డి పద్మ సీపీని కలిసిన వారిలో ఉన్నారు. కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో షర్మిల, ఆమె కుటుంబసభ్యులపై జనసేన పార్టీ కార్యకర్తలు అభ్యంతరకరమైన మిగతా 2లో

జగమే మాయ!



బతుకుల్లో
సం'క్రాంతి' కోసం..
అర్ధశతకానికి అన్‌రాక్ దీక్షలు



నర్సీపట్నం, న్యూస్‌లీడర్ : తమ బతుకుల్లో క్రాంతి కోసం నిర్వాసితులుగా మారిన రైతులు పోరుబాట పట్టారు. అన్‌రాక్ అల్యూమినియం కర్మాగారం నిర్మాణం కోసం సాగు భూములు ఇచ్చి రైతులు నిర్వాసితులుగా మిగతా 2లో



అన్నమో రామచంద్రా...!
పండుగ పూట జీతాలు లేవు
పస్తులతోనే హోం గార్డుల సంక్రాంతి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పండుగ పూట పప్పన్నం తినాలని ప్రతీ వారికీ ఉంటుంది, పాపం వారేంచేశారో కానీ సక్రమంగా నెలకు జీతాలు అందవు, ఇక, పెద్ద పండుగ సంక్రాంతి కైనా జేబులు నిండుతాయేమోనని ఆశలు పెట్టుకున్న వారికి తీవ్రమైన మనోవేదనే మిగిలింది. పండుగ వచ్చేసినా జీతం మాత్రం పడలేదు. దాంతో, పస్తులతోనే పండుగ చేసుకోవాలా అంటూ హోం గార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు రక్షణగా నిలుస్తూ, బాధ్యతాయుతమైన ఉద్యోగాన్ని మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధములేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | మంగళవారం 15-1-2019

భోగ భాగ్యాల భోగి

(మొదటిపేజీ తరువాయి)

తెల్లవారుజామునే వీధుల్లో భోగిమంటలు వేసి సంబరాలు చేసుకున్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలసి భోగి వేడుకల్లో పాల్గొన్నారు. అందరి కష్టాలు భోగిమంటల్లో కాలిపోయి, సుఖశాంతులు చేకూరాలని కోరుకున్నారు. అందమైన ముగ్గులతో వీధులు కళకళలాడాయి. పిల్లలకు భోగిపళ్లు పోసి సకల ఆరోగ్యసౌభాగ్యాలు కలగాలని ఆక్షాంచించారు. కుల,మతాలకు అతీతంగా రాజమండ్రి పట్టణంలో భోగి సంబరాలు జరిగాయి. అజాద్ చౌక్ లో హిందూ ముస్లిం బాయ్ బాయ్ అంటూ తెల్లవారుజాము నుంచే భోగి మంటలు వేసి సందడి చేశారు కాలనీ వాసులు . తెలుగు సంస్కృతిలో భాగంగా జరుపుకునే భోగి పండుగలో పాల్గొనడం..చాలా ఆనందాన్ని ఇచ్చిందంటున్నారు ముస్లిం సోదరులు. పశ్చిమగోదావరి జిల్లాలో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఏలూరు, భీమవరం ప్రాంతాలతో పాటు



గ్రామాల్లోనూ తెల్లవారు జామునే భోగిమంటలు వేశారు. రంగురంగుల ముగ్గులతో వీధులన్నీ అందంగా ముస్తాబయ్యాయి. ఏలూరులో భోగి సందర్భంగా మహిళలు కోలాటాలు, గంగిరెద్దుల ఆటలతో సందడి సందడిగా మారింది. సంక్రాంతి పండుగ ఉద్దేశాన్ని అందరికీ వివరించేలా పాడిపంటలు, గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

ఇరాన్లో కూలిన సైనిక విమానం

10 మంది మృతి

తెహ్రాన్: ఇరాన్ రాజధాని తెహ్రాన్లో సైన్యానికి చెందిన ఓ కార్గో విమానం కుప్పకూలింది. ఆ దేశ మీడియా సమాచారం ప్రకారం విమానంలో ఉన్న 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. విమానం ల్యాండ్ చేస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఇరాన్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రతినిధి రీజా జాఫర్జాదేహ్ అక్కడి మీడియాకు వెల్లడించారు. మాంసం సరఫరా చేసేందుకు కిర్గిస్థాన్ రాజధాని బిషెక్ నుంచి ఈ కార్గో విమానం బయల్దేరింది. అయితే వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో పైలెట్ విమానం వేరే రన్వేపై దించేందుకు ప్రయత్నిస్తుండగా పక్కనే ఉన్న భవనాన్ని ఢీకొట్టి కుప్పకూలిపోయింది. విషయం తెలుసుకున్న వెంటనే సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. విమానం కూలిన ప్రదేశంలో భారీ ఎత్తున పొగ వ్యాపించింది.

నాపై దుష్ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

కామెంట్లు పెడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తనపై అనవసరమైన కామెంట్లు చేస్తున్నారంటూ షర్మిళ దంపతులు సీపీని కలిసి ఫిర్యాదు చేశారు. అలాగే ఇటీవల వైఎస్ కుటుంబసభ్యులపై టీడీపీ సీనియర్ నేత జేసీ దివాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది. ఈ విషయాన్ని కూడా షర్మిళ పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీపీ ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా, సామాజిక మాధ్యమాల్లో తనపై చేస్తున్న అభ్యంతర వ్యాఖ్యలను వైసీపీ మహిళా నేత షర్మిల తీవ్రంగా ఖండించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టడం బాధాకరమని, వీటి వెనుక టీడీపీ నాయకుల హస్తం ఉందని ఆమె ఆరోపించారు. తనకూ, సినీ నటుడు ప్రభాస్‌కు సంబంధం ఉందని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారు. నా జీవితంలో ప్రభాస్‌ను ఎప్పుడూ కలవలేదు, ఆయనతో మాట్లాడలేదు. 2014 ఎన్నికల ముందు కూడా ఇలాంటి ప్రచారాలే చేశారు. అప్పుడు పోలీసులు చర్యలు తీసుకోవడంతో కొంతకాలం ఆగింది. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మళ్లీ ఈ దుష్ప్రచారాన్ని మొదలుపెట్టారు. దీని వెనుక టీడీపీ హస్తం ఉంది' అని షర్మిల ఆరోపించారు. ఇది తన ఒక్క దానికే జరిగిన అవమానంగా భావించట్లేదని, స్త్రీల పట్ల చులకనభావంతో రాస్తున్న రాతలను, దుష్ప్రచారాన్ని మన సమాజం ఆమోదించవచ్చా? అని షర్మిల ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం, మానవహక్కులు, సమానత్వం లాంటి గొప్ప గొప్ప పదాలు కాగితాలకు, చర్చలకు మాత్రమే పరిమితం కాకూడదన్నారు. ఇవి వాస్తవరూపం దాల్చాలంటే మనం గొంతెత్తాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి ప్రచారాలకు వీలు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్న తన ఫిర్యాదుకు ప్రజాస్వామ్యవాదులు, జర్నలిస్టులు, మహిళలు మద్దతు పలకాలని కోరారు.

అన్నమో రామచంద్రా...!

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహిస్తున్న హోం గార్డులది ఇపుడు బతుకు పోరాటమైంది. ఏ నెలకు ఆ నెల జీతాలు సవ్యంగా రావు. రోజుకు ఆరు వందల రూపాయలు వంతున నెలకు పద్దెనిమిది వేల రూపాయలు వారికి చెల్లిస్తారు. అయితే, వీరికి సంబంధించిన బిల్లులను సంబంధిత శాఖ పంపించడంలో జాప్యంతో పాటు, వీరి విషయంలో ఎవరూ పెద్దగా పట్టించుకోకపోవడంతో ప్రతీ నెలా జీతాలు సకాలంలో రావడంలేదంటున్నారు. విశాఖ నగరంలో 875 మంది వరకూ హోం గార్డులు ఉన్నారు. వీరు రోజంతా గొడ్డు చాకిరీ చేస్తారు. పోలీసుల కంటే కూడా బాగా కష్టపడతారు. పోలీసు శాఖలో ఉన్న సిబ్బంది కొరతను తీర్చేందుకు హోం గార్డులను బాగా ఉపయోగించుకుంటున్నా వారి జీతాల విషయంలో మాత్రం శ్రద్ధ తీసుకోకపోవడంతో ఏ నెలకు ఆ నెలకు ఇబ్బందులు తప్పడంలేదని అంటున్నారు. ముఖ్యంగా, పండుగల సీజన్‌లో జీతం రాకపోవడంతో వారు మరింతగా కృంగిపోతున్నారు. ఇదే విధంగా డిసెంబర్ 25 క్రిస్మస్‌కు కూడా జీతాలు అందలేదని హోం గార్డులు వాపోతున్నారు. ఇక, నవంబర్ నెల జీతం జనవరి 2న అందిందని, డిసెంబర్ నెల జీతం ఇప్పటికీ ఇవ్వలేదని వారు వాపోతున్నారు. ఆ శాఖలోని సిఐ, డిఎస్పి, కమాండెంట్లకు ఠంఛనుగా 30వ తేదీనే జీతం పడిపోతూండగా, హోం గార్డుల బాధలను పట్టించుకునే వారు మాత్రం కనిపించడంలేదని అంటున్నారు. ఇప్పటికైనా తమ జీతాలను సక్రమంగా ప్రతీ నెలా అందేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండు చేశారు.

కోడ్ఢీ.. బరితెగిస్తున్నారా

(మొదటిపేజీ తరువాయి)

తొలగించారు. ఇక, పందేల్లో కుక్కుట శాస్త్రంపై చాలా మం ది ఆధారపడుతున్నారు. అందులోని సూత్రాల ప్ర కారం సంక్రాంతికి 6 నెలల కు ముందుగానే కోళ్లను సిద్ధం చేస్తారు. వాటితో ఈత కొట్టించ డం, జీడిపప్పు దగ్గర నుంచి మాంసం వరకు మేతగా వేసి బలీయంగా తయారు చేస్తారు. ఈ తరహా కోళ్లు రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ధర పలుకుతాయి. తలసానికి ఆహ్వానం..భారీగా స్వాగత ఏర్పాట్లు.. ఈ సారి ఏపిలో జరుగుతున్న కోడి పందేలకు తెలంగాణ నేతలు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలుస్తున్నారు. తెలంగాణలో ఎన్నికలు పూర్తి కావటంతో ఫ్రీగా ఉన్న తెలంగాణ రాజకీయ ప్రముఖులు ఏపిలో కోడి పందేల వీక్షణ కోసం ప్రత్యేకంగా తరలి వస్తున్నారు తెలంగాణ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కు గోదావరి జిల్లాలోని మిత్రుల నుండి ఆహ్వానం అందింది. ఆయన హైదరాబాద్ నుండి కారులో విజయవాడ చేరుకుంటారు. అక్కడ ఆయనకు ఏపి యాదవ సంఘాలు భారీగా ఆహ్వానం పలికేందుకు ఏర్పాట్లు చేసారు. కనకదుర్గ దర్శనం చేసుకొని భీమవరం వెళ్తారు. అక్కడే మంగళవారం రాత్రి వరకు ఉంటారు. కోది పందేలను వీక్షించటానికే స్థానిక నేతలు ఆయన్ను ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ ప్రాంతానికి చెందిన వారు దాదాపు 30 వేల మందికి పైగా ఏపికి చేరుకున్నట్లు సమాచారం. మొత్తానికి తమిళనాడులో జల్లికట్టు మాదిరిగా ఏపీలోనూ కోడి పందేలకు మంచి పేరుంది. దీన్ని సంప్రదాయంగా పాటించడమే కాకుండా ప్రతిష్టగా తీసుకుని మరీ ఏటేటా నిర్వహిస్తున్నారు.

హెరిటేజ్ ఉద్యోగులతో చంద్రబాబు ఆత్మీయ సభ

తిరుపతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. తిరుపతి శివారులోని కాశిపెంట్లలో గల హెరిటేజ్ పరిశ్రమకు వెళ్లిన సీఎం చంద్రబాబు.. అక్కడి గోకులం ప్లాంట్‌లో ఉద్యోగులు, పాడిరైతులతో ఆత్మీయ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 26 సంవత్సరాలుగా ఎలాంటి అపవాదు లేకుండా సమర్థవంతంగా నిర్వహిస్తున్న కంపెనీ హెరిటేజ్ అని ప్రశంసించారు. నీతి, నిజాయతీగా ఉంటే వ్యాపారులు కూడా సత్ఫలితాలను ఇస్తాయని, తప్పుడు పనులు చేసి వ్యాపారులు చేస్తే కచ్చితంటా పట్టుబడుతారని ఆయన అన్నారు. ఒకప్పుడు కుటుంబం కోసం ప్రారంభించిన హెరిటేజ్.. నేడు సమాజానికి ఉపయోగపడే కంపెనీగా ఎదిగిందన్నారు. ప్రతిరోజు 15లక్షల మంది వినియోగదారులకు కంపెనీ సేవలందిస్తోందని కొనియాడారు. హెరిటేజ్ దినదినాభివృద్ధి చెందాలని, దేశంలోనే డైరీ ఉత్పత్తుల్లో చిరునామాగా నిలవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తన సతీమణి భువనేశ్వరిపై ప్రశంసలు కురిపించారు. హెరిటేజ్ సంస్థ కోసం ఆమె ఎంతగానో పాటుపడుతున్నారన్నారు.

జల్లికట్టులో విషాదం: ఇద్దరి పరిస్థితి విషమం

చెన్నై: తమిళనాడులో పొంగల్ వేడుకల్లో భాగంగా నిర్వహించే సంప్రదాయ సాహస క్రీడ జల్లికట్టు క్రీడ సోమవారం ప్రారంభమవుతూనే విషాదం చోటుచేసుకుంది. జల్లికట్టు పోటీలో భాగంగా 300 ఎద్దులను అదుపు చేయడానికి 400 మంది యువకులు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని పుదుకోట్టై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు పుదుకొట్టే జిల్లా తసంగుర్చిలో తొలి జల్లికట్టు పోటీలను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విజయ భాస్కర్ ప్రారంభించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో జల్లికట్టు నిర్వహించేందుకు పలు ప్రాంతాల్లో భారీ ఏర్పాట్లు చేశారు. జల్లికట్టు వేడుకలను వీక్షించేందుకు పలు ప్రాంతాల నుంచి జనం భారీగా తరలివచ్చారు. ఇదిలా ఉండగా, సంక్రాంతి పండగను పురస్కరించుకుని తమిళనాడుతో పాటు సరిహద్దులోని చిత్తూరు జిల్లాలో జల్లికట్టు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. జల్లికట్టులో పాల్గొనేందుకు యువత ఉత్సహం కనబరుస్తున్నారు. జిల్లాలోని రామచంద్రా పురం మండలం అనుప్పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న జలికట్టు వేడుకలకు భారీగా జనాలు తరలివచ్చారు. పోటీలో భాగంగా పశువులను పట్టుకునేందుకు యువకులు రంగంలోకి దిగుతున్నారు. జల్లికట్టును వీక్షించేందుకు వచ్చిన యువత కేరింతలు కొడుతూ ఉత్సహంగా గడుపుతున్నారు. అక్కడికి పెద్ద సంఖ్యలో తరలివచ్చినవారికి రేఖలచేను గ్రామ యువత అన్నదానం చేసింది.

వరుస స్నాచింగ్‌లతో స్థానికుల బెంబేలు

చోద్యం చూస్తున్న పోలీసులు

ఎంఎడి,న్యూస్‌లీడర్: వరుస గొలుసు స్నాచింగ్‌లతో స్థానికులు బెంబేలెత్తుపోతున్నారు. మురళీ నగర్, ఎన్ జి ఓ ఎస్ కాలనీలో సోమవారం ఓ గుర్తు తెలియని వ్యక్తి స్కూటర్ పై వచ్చి ఓ వృద్ధురాలి మెడలో గొలుసు దొంగతనం చేసి పరారయ్యాడు. స్థానిక సమాచారం మేరకు డి.అన్నపూర్ణ (70) మురళీ నగర్ ఇంటి వద్ద నుండి ఒంటరిగా నడుస్తు వస్తున్న మార్గంలో ద్వి చక్ర వాహనంపై గుర్తు తెలియన వ్యక్తి గొలుసు తెంచుకుని పరారయ్యాడు .స్థానికులు స్థానిక కంచరపాలెం క్రైం విభాగం పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు రంగంలోకి దిగిన సమాచారం నమోదు చేసుకున్నారు . క్రైమ్ సిఐ నవీన్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై మన్మథ రావు కేసు నమోదు చేసినట్టు సమాచారం .ఈ నేపద్యముల్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ సిఐ మళ్ల శేషు ఆదేశాల మేరకు ఎస్ ఐ సురేష్ పలుప్రాంతాల్లో ఈ స్నాచింగ్లు విషయమై తమ సిబ్బంది తో గస్తీ నిర్వహించారు .



చోద్యం చూస్తున్న క్రైమ్ విభాగం పోలీసులు ..

కంచరపాలెం క్రైం విభాగం పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో వరుస స్నాచింగ్లతో స్థానికులు బెంబేలెతిపోతున్న గస్తీ మాత్రం తూతూ మంత్రంగా చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల శాంతినగర్ మర్రిపాలెం, ఎన్జివోస్ కాలనీ, శాంతినగర్‌లలో ఎన్నో స్నాచింగ్‌లతో జరిగిన ఇప్పటి వరకు ఆ కేసులు ఇప్పటివరకు కొలిక్కి రాకపోవడం గమనఃర్హం.

బతుకుల్లో సం'క్రాంతి' కోసం..

(మొదటిపేజీ తరువాయి)

మారారు. పారిశ్రామిక అభివృద్ధిలో అన్నం పెట్టే రైతన్నలు సమిదులయ్యారు. భూములు తీసుకున్న సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని 50 రోజులుగా అన్‌రాక్ నిర్వాసితులు మాకవరపాలెం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహారదీక్షలు చేస్తున్నారు. పంటలు దిగుబడి సమయంలో సంక్రాంతి వచ్చిందంటే వీరి ఇంట ధాన్యరాసులు కళకళలాడేవి. చేతికి డబ్బులు అందేవి. నూతన వస్త్రాలు ధరించి వ్యవసాయ పనిముట్లకు రంగులు అద్ది పూజలు చేసి పల్లెలకు పెద్ద పండుగ అయిన సంక్రాంతిని తీసుకువచ్చే రైతులు నిర్వాసితులుగా మారి ఇప్పుడు క్రాంతి కోసం ఎదురు చూస్తున్నారు. పంటలు పండే భూములు పోయి జీవనాధారణ కోల్పోయారు. భూములు తీసుకునే సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ప్రతీ నిర్వాసితుల కుటుంబానికి ఇస్తానన్న రెండు సెంట్ల స్థలం కోసం అడుగుతున్నారు. పశుక్రాంతి పథకం ద్వారా ఇస్తానన్న పాడి గేదెలు ఇమ్మంటున్నారు. వన సంరక్షణ సమితులు ఏర్పాటు చేసి నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని కోరుతున్నారు. అన్‌రాక్ కర్మాగారం తెరిపించాలని, తమ పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లతో చేస్తున్న నిరాహారదీక్షలు 50వ రోజుకు చేరుకున్నాయి. పెథాయ్ తుపాన్ సమయంలో సైతం చలిగాలులు వీచినా లెక్క చేయలేదు. శిబిరంలో ఉండి దీక్షలు కొనసాగించారు. ఈ సంక్రాంతి పండుగ రోజుల్లో కూడా తమ జీవితాల్లో క్రాంతి కోసం నిరాహారదీక్ష చేస్తున్నారు. వేలాది మంది నిర్వాసితులు, నిరుద్యోగులు తమ ఆకాంక్షను పాలకులకు అర్థం కావాలని మొక్కవోని దీక్షతో పోరాడుతున్నారు. అన్‌రాక్ భూములు ఇచ్చిన రైతులు 2500 కుటుంబాలు ఉన్నాయి. వీరందరికి వ్యవసాయమే జీవనాధారం. వీరికి పాడి గేదెలు ఇస్తామని ఒప్పందం ఉంది. అయినా ఒప్పందాన్ని అమలు చేయడం లేదు. అన్‌రాక్ పరిశ్రమ చుట్టూ అటవీ ప్రాంతం ఉంది. వేల ఎకరాలు అటవీ ప్రాంతంలో వన సంరక్షణ సమితులు ఏర్పాటు చేసి నిర్వాసితులైన రైతులకు ఉపాధి కల్పించే అవకాశం ఉంది. ఈ దిశగా కూడా అధికారులు కదలడం లేదు. ప్రధాన డిమాండ్ అయిన పశువుల పాక నిర్మాణం కోసం ఇస్తామన్న రెండు సెంట్ల స్థలం కోసం కేటాయించిన స్థలంపై స్టే ఉంది. మొత్తం డిమాండ్లలో తీర్చగలిగే అవకాశం ఉన్న పాడి గేదెల పంపిణీ, విఎస్ఎస్‌ల ఏర్పాటు, రెండు సెంట్ల స్థలానికి పట్టాలు పంపిణీపై చర్యలు చేపట్టి దీక్షలు విరమింపజేయవచ్చు. కానీ అన్‌రాక్ నిర్వాసితుల దీక్షల పట్ల అధికారులు తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారనేది 50 రోజులుగా దీక్షలు చేస్తున్న కనీసం చర్చలు జరపకపోవడమే ఇందుకు నిదర్శనం.

రెండు సెంట్ల స్థలం పట్టాల నేపథ్యం ఇది:

అన్‌రాక్ కంపెనీకి భూములు ఇచ్చిన రైతులకు జీవనాధారం కోసం పశువుల పాక నిర్మాణానికి రెండు సెంట్ల వంతున పట్టాలు ఇవ్వాలని నిర్ణయించారు. దీని కోసం 80 ఎకరాల స్థలం కేటాయించారు. రీహ్యాబిటేషన్,



రీసెటిల్‌మెంట్(ఆర్‌అండ్‌ఆర్) ప్యాకేజీ కింద నిర్వాసితులకు అగ్రిమెంట్ కూడా ఇచ్చారు. అప్పటి మంత్రి కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓ ఈ అగ్రిమెంట్‌పై సంతకాలు చేశారు. ఆన్‌రాక్ యాజమాన్యం సైతం 80 ఎకరాల స్థలాన్ని నిర్వాసితులకు ఇవ్వడానికి వీలుగా ఆ స్థలానికి డబ్బులు కూడా చెల్లించారు. అయితే ఈ స్థలంలో నిర్వాసితులు కానీవారికి పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వ అవసరాలకు ఈ స్థలాన్ని కేటాయించడానికి రెవెన్యూ అధికారులు చర్యలు ప్రారంభించడంతో తాము స్టే తీసుకువచ్చామని అన్‌రాక్ వైస్ చైర్మన్ ఎల్ఎస్.రావు అంటున్నారు. ఎనిమిది సంవత్సరాల క్రితమే రెండు సెంట్ల స్థలంకు పట్టాలు ఇవ్వడానికి అన్‌రాక్ యాజమాన్యం డబ్బులు చెల్లించిన పట్టాల పంపిణీలో రెవెన్యూ అధికారులు జాప్యం చేశారనేది నిర్వాసితుల ఆరోపణ. గత ఏడాదిలో ఇతర అవసరాలకు నిర్వాసితుల స్థలాన్ని ఎందుకు కేటాయించాలనుకున్నారో తెలియడం లేదని నిర్వాసితులు అంటున్నారు. అన్‌రాక్ భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఒప్పందం ప్రకారం రెండు సెంట్ల స్థలం కేటాయించాలనేది తమ అభిమతమని అన్‌రాక్ వైస్ చైర్మన్ అన్నారు. నిర్వాసితులకు రెండు సెంట్లకు పట్టాలు ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు జాప్యం చేశారని అంటున్నారు. 80 ఎకరాల భూమిలో నిర్వాసితులకు మాత్రమే రెండు సెంట్ల స్థలానికి పట్టాలు ఇస్తామని, ఇతర అవసరాలకు ఈ భూమి కేటాయించబోమని రెవెన్యూ అధికారులు లేఖ ఇస్తే కోర్టు నుంచి తీసుకువచ్చిన స్టేను ఉపసంహరించుకుంటామని చెప్పారు. అంటే అధికారులు చొరవ చూపితే రెండు సెంట్ల స్థలానికి పట్టాలు ఇవ్వడం అనే సమస్య కూడా పరిష్కారమౌతుంది. కానీ అధికారులు నిర్వాసితులను గాలికి వదిలేయడం అసలు వారిని ప్రజలుగా గుర్తిస్తున్నారనే అనుమానాలు నిర్వాసితులు వ్యక్తం చేస్తున్నారు.

అన్‌రాక్ ఫ్యాక్టరీ తెరవటంపై ప్రభుత్వానికి బాధ్యత లేదా.?:

అన్‌రాక్ అల్యూమినియం కర్మాగారం తెరిపించి ఉపాధి అవకాశాలు కల్పించాలనేది నిరుద్యోగుల డిమాండ్. దివంగత ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖరరెడ్డి హయాంలో 2009లో ఈ కర్మాగారాన్ని నిర్మించారు. అప్పట్లో విశాఖ ఏజెన్సీలో జెర్రెల అటవీ ప్రాంతంలో ఉన్న బాక్సైట్ గనులు కేటాయించడానికి ఎంఒయు కుదిరింది. గిరిజనుల నుంచి వ్యతిరేకత రావడం ప్రభుత్వం మారడంతో బాక్సైట్ తవ్వకాలు జరగలేదు. ముడి ఖనిజం లేక కర్మాగారం నడపటం పై నీలినీడలు ఏర్పడ్డాయి. అయినా అన్‌రాక్ యాజమాన్యం ఆస్ట్రేలియా నుంచి బాక్సైట్‌ను కొనుగోలు చేసి కొంత కాలం ఫ్యాక్టరీని నడిపారు. అయితే నిరంతరం బాక్సైట్ సరఫరా లేకపోవడంతో ఫ్యాక్టరీని నడపలేకపోయారు. ఈలోగా ఫ్యాక్టరీని ఆర్థిక సమస్యలు చుట్టుముట్టాయి. ఫ్యాక్టరీలో పని చేసిన వందలాది మంది నిరుద్యోగులు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కొన్నారు. వాస్తవంగా ఫ్యాక్టరీ నడిస్తే ఇక్కడ అల్యూమినియం రేకు తయారయ్యే స్మెల్టర్ నిర్మిస్తే సుమారు 20వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఫ్యాక్టరీ నడిస్తే నర్సీపట్నం ప్రాంతంతో పాటు జిల్లాలో వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. ఉద్యోగాల కల్పనకు పరిశ్రమల కోసం విదేశాలు పట్టుకు తిరిగే మన పాలకులు వేలాది మందికి ఉపాధి కల్పించే అన్‌రాక్ ఫ్యాక్టరీ తెరవడానికి ఎందుకు ప్రయత్నించడం లేదని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. అన్‌రాక్ ఫ్యాక్టరీ తెరవడానికి ప్రభుత్వమే చొరవ చూపాలని అంటున్నారు. ఫ్యాక్టరీ నడపటానికి అవసరమైన ముడి సరుకు నాతవరం మండలం సరుగుడు అటవీ ప్రాంతం నుంచి లేటరైట్ పేరుతో తరలిపోతున్న బాక్సైట్ ఖనిజాన్ని కేటాయించాలని నిర్వాసితులు కోరుతున్నారు.

కాలువలు తవ్వారు.. వేయడం మరిచిరి

- కుమ్మరవీధి కాలువలతో జనం ఇక్కట్లు
- మూడు నెలలు గడిచినా నిర్మాణానికి నోచుకోని వైనం
- చోద్యం చూస్తున్న జీవీఎంసీ జోన్-3 అధికారులు
- దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి నిర్లక్ష్య వైఖరిపై మండిపాటు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తవ్విన కాలువల నిర్మాణం జాప్యంతో జనం ఇక్కట్లు పడక తప్పడం లేదు. కాలువల నిర్మాణంపట్ల జీవీఎంసీ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే అసలు పట్టించుకోకపోవడం పట్ల జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది కాలువలను తవ్విన నేటికీ నిర్మాణానికి నోచుకోకపోవడంతో జనం ఇక్కట్లు పడుతున్నారు. ఇంటి ముందు కాలువల్లో పేరుకుపోయిన చెత్తచెదారాల కంపు భరిస్తూ జీవనం సాగించాల్సిన దుస్థితి ఎదురవుతోంది. రెండు మూడు అడుగుల లోతు, నాలుగైద అడుగుల వెడల్పుతోతవ్విన కాలువలు దాటేందుకు స్థానికులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ముదుసలి, పిల్లలైతే తవ్వి వదిలేసిన కాలువలు దాటేందుకు నానా హైరానా పడుతున్నారు. మరొపక్క కాలువల్లో నీరు నిల్వతో దోమలు పెరిగి జనం తీవ్ర రోగాల బారిన పడుతున్నారని వాపోతున్నారు. కాలువలను తవ్వి కొత్తగా నిర్మాణం చేస్తామంటూ గొప్పలు పలికిన స్థానిక టీడీపీ నేతలు పట్టించుకోకపోవడం పట్ల జనం విరుచుకుపడుతున్నారు. స్మార్ట్‌సిటీగా గొప్పలు పలికే జీవీఎంసీ అధికారులు సైతంఇటు పక్క చూడకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జీవీఎంసీ 21వ వార్డు కుమ్మరవీధి ప్రాంతంలో మూడు నెలల క్రిందట పాత కాలువల స్థానంలో కొత్త కాలువల నిర్మాణం చేస్తామంటూ టీడీపీ నేతలు జీవీఎంసీ కాంట్రాక్టర్‌సిబ్బంది కాలువలు తవ్వారు. అయితే నెలలు గడుస్తున్నా కొత్తకాలువల నిర్మాణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి నిర్లక్ష్యధోరణి అవలంభించడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న కాలువలు తవ్వి కొత్తకాలువలు నిర్మాణం చేపట్టకపోడవంతో జనం నరకయాతన అనుభవించాల్సి దుస్థితిఎదురవుతోంది. రాత్రివేళలో కాలువలు దాటేందుకు పలుచోట్ల ఇబ్బందులు పడుతున్నారని జనం వాపోతున్నారు. ఎన్నాళ్లీ అవస్థలంటూ ప్రశ్నిస్తున్నారు. జోన్-3 కమిషనర్, శానిటరీ విభాగం అధికారులు ఈ వ్యవహారంలో అనుసరిస్తున్న వైఖరిపట్ల ప్రజలు మండిపడుతు న్నారు. 21వతేదీ నుంచి వీధి పోలమాంబ అమ్మవారి పరస ఉత్సవాలు జరగనుండడంతో స్థానికులు ఎప్పుడెప్పుడు నిర్మాణం పనులు మొదలవుతాయన్న ఆశతో ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడింది. జన్మభూమి కార్యక్రమంలో వార్డు నాయకులు ఈ విషయం ప్రస్తావించకపోవడంపట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రజా సమస్యలపట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం తగదనిప్రజలు తలపోస్తున్నారు. దోపలు కంపుతో నిత్యం నరకయాతన అనుభవించాల్సిందేనా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని కాలువల నిర్మాణ పనులు సత్వరం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.





పాపా హోమ్‌లో భోగి సంక్రాంతి సంబరాలు



భోగి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సూర్యాబాగ్ దరి పోలీస్ రిజర్వ్ బ్యారెక్స్ క్వార్టర్స్‌లో గల పబ్లిక్ , పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ పాపాహోం ప్రాంగణంలో భోగి మరియు సంక్రాంతి సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించినాము. భోగి పండుగను పురస్కరించుకొని ఈ తెల్లవారుజామున 5 గం॥లకు భోగిమంట వేయడం జరిగినది. ఈ భోగిమంట 14 అడుగుల ఎత్తులో ఉవ్వెత్తున ఎగసి అగ్ని జ్వాలలతో కళకళలాడింది. భోగి మరియు సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని పాపాహోం అధ్యక్షులు పి.సత్యనారాయణ పాపాహోం బాలలకు భోగి వేడుక విశిష్టతను, సంక్రాంతి వైభవాన్ని పిల్లలందరికి తెలియజేశారు. మన సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగతో పాటు ప్రతి పండుగను ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాపాహోం కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులతో సంక్రాంతి సంబరాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో వృద్ధులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జహీర్ అహ్మద్ ఆర్థిక సహకారంతో ఆశ్రమంలోని వృద్ధులకు, అనాధలకు నూతన వస్త్రాలు, మిఠాయిలు పంచిపెట్టారు. ఒక్కరు సంక్రాంతి పండుగను అత్యంత ఘనంగా జరుపుకోవాలని డాక్టర్ అహ్మద్ ఆకాంక్షించారు. ఈ సంబరాల్లో సంస్థ అధ్యక్షులు ఎస్ అప్పారావు, డిడి అగర్వాల్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

భూకబ్జాదారుల నుంచి కాపాడండి

రౌడీలు,గూండాల నుంచి రక్షణ కల్పించండి : బాధితుడు రెడ్డియ్య



విలేకరుల సమావేశంలో పాల్గొన్న రెడ్డియ్య

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: కబ్జాదారుల చెరనుంచి తనభూమిని కాపాడి, రౌడీల నుంచి తనకు రక్షణ కల్పించాలని బాధితుడు పేపకాయల రెడ్డియ్య కోరారు. సోమవారం వీజెఎఫ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996 సం.లో తన తండ్రి నూకరాజు సీతమ్మధార బాలయ్య శాస్త్రీ లేఅవుట్ లో 300 చదరపు గజాల స్థలం కొన్నారన్నారు. అయితే ఈస్థలం తమదంటూ గంటా బాబూరావు 2008సం.లో తనకు వ్యతిరేకంగా కోర్టులో కేసు వేశాడన్నారు.అయితే ఆకేసు విచారణలు జరిగిన అనంతరం 2018 నవంబరు 16తేదీన కోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చాందని ఆర్డరు కాపీలు చూపించారు. అప్పటినుంచి ఈనెల 10వతేదీ వరకూ తమ ఆదీనంలోనే స్థలం వుందని తెలిపారు. ఇప్పుడు కొందరు రౌడీలతో రామకృష్ణ అనే వ్యక్తి వచ్చి తన స్థలంను దౌర్జన్యంగా కబ్జా చేశాడని తెలిపారు. నాల్గవ పట్టణపోలీసులకు దౌర్జన్యం విషయం పై ఫిర్యాదు చేయగా సివిల్ మేటర్‌లో పోలీసులు న్యాయం చెయ్యలేమని కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఎస్ఎంఎస్ డెవలపెర్స్ కు చెందిన వ్యక్తులుగా తెలియ వచ్చిందని, పూర్తి వివరాలు తెలియాల్సి వుందన్నారు. తక్షణమే కోర్టు ఆర్డరు ప్రకారంరెవెన్యూ,పోలీసులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈసమావేశంలో ప్రముఖ న్యాయ వాది గోవింద్ రెడ్డి, వాచ్‌మేన్ గోపీ పాల్గొన్నారు.

ప్రతి ఇంటి సంక్రాంతి పండగ జరుపుకోవాలి : కృష్ణారెడ్డి



సీతమ్మధార: తెలుగు వారి పెద్ద పండగ సంక్రాంతి ప్రతి ఇంటా సిరి సంపదలు నింపాలని స్వాతి ప్రమోటర్స్ కార్పొరేట్ కార్యాలయంతోపాటు, అన్ని శాఖల్లోను సంక్రాంతిని నిర్వహించారు. గంగిరెద్దులతో పల్లెటూర్లలో కనిపించే దూడూ బసవన్నల తో నృత్య గారడి చేయించారు. సన్నాయ మే ళంతో, సంక్రాంతి పాటలు పాడించారు. కొత్త బట్టలు, బియ్యం, బెల్లం, తాంబూలాలు ఇచ్చి గౌరవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్ర దాయాలకి సంక్రాంతి తొలి పండగ అన్నారు.

భోగి మంటలతో సంక్రాంతి సందడితో,కనుమ, ముక్కనుమ సంబరాలు రాబోయే పండగలకు స్వాగతం పలుకుతాయన్నారు. ఈ సందర్భంగా ఎండి రమేష్‌రెడ్డి, ఇడి సురేష్‌రెడ్డి, డైరెక్టర్ జి రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఎంఎస్ఎన్ రాజు, వైస్ ప్రెసిడెంట్ ఎంబిఎన్ సత్యనారాయణలు నగరవాసులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



సీతంపేట ఐటిడిఎ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏరో స్పోర్ట్సు పేస్ట్ 2019లో భాగంగా సోమవారం రెండో రోజు ఉదయం7గంటలుకే మూడురకాలు ఎయిర్‌షో ఏర్పాటు చేశారు. సాహస క్రీడలు పర్యాటకలను మైమరిపిస్తున్నాయి. మన్యం సాహస క్రీడలకు వేదిక కావడంతో గిరిజనులు ఆనందాన్ని అవదులు లేవు. ఎక్కడో హిమాలయ ప్రాంతాల్లో విహారం చేసే సీతంపేటలో ఎర్పాటు చేయడం మన్యంలో పర్యాటకలు మన్యం అందాలు చూస్తూ గగనతలంలో ఆనందంగా వ్యక్తం చేస్తున్నారు. పండుగ రోజుల్లో ఇటువంటి ఏర్పట్లు చేయడం పర్యాటక ఆకర్షింపజేశారు.

–న్యూస్‌లీడర్, సీతంపేట

ఎన్ఏడీ జంక్షన్‌లో సంక్రాంతి సందడి



ఎన్ఏడ్,న్యూస్ లీడర్ : సంక్రాంతి పండగ సందర్భంగా తెలుగు లోగిళ్లు సందడిగా మారాయి. పల్లెల్లో తెలుగు సంస్క ృతి సంప్రదాయాలు ఉట్టిపడుతున్నాయి. ఇళ్ల ముందు రంగవల్లులు కనువిందు చేస్తున్నాయి. భోగి మంటలు వేసి ఆనందోత్సాహలతో వేడుకలు జరుపుకొంటున్నారు.విశాఖ ఉత్తర నియోజక వర్గం వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం ఆవరణలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి . భోగిని పురస్కరించుకుని తెల్లవారు జామున భోగి మంటలు వేశారు. ఈ మేరకు నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యములో పార్టీ కార్యకర్తలు కలిసి భోగి మంటల వెలుగుల్లో సంక్రాంతికి స్వాగతం పలికారు. భోగి మంటలు వేశారు. సంక్రాంతి పండుగ విశిష్ట తను చాటుతూ సంప్రదాయాలను గుర్తు చేసేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అదే విధంగా ఎన్ ఏ డి జంక్షన్ గవరవీధి బుచిరాజు పాలెం కంచరపాలెం ,మర్రిపాలెం , తదితర ప్రాంతాల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది. నగరంలో వాడవాడలా చిన్నా పెద్దా అందరూ కలిసి భోగి మంటలు వేశారు. భోగి వేడుకల్లో పాల్గొన్నారు. తెల్లవారుజాము నుంచే భోగి మంటలు వేసి ఆనందోత్సాహాలతో నగరవాసులు వేడుకలు జరుపుకొంటున్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు నంబళ్ల ఈశ్వరరావు , బొడ్డు ఎర్రు నాయుడు ఆళ్ళ శివ గణేష్ ,గణేష్,రాయుడు శ్రీను, భాకీ. శ్యామ్ కుమార్ రెడ్డి,కె.శశికళ ,పైడి. రమణ, ముత్యం సూర్యారావు,రాష్ట్ర మహిళా ప్రధాన కార్య దర్శి శ్రీ దేవి వర్మ , పార్టీ శ్రేణులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

శోభాయమానంగా భోగి వేడుకలు



అభిరాం హెవెన్‌లో భోగి సంబరాలు

గాజువాక, న్యూస్‌లీడర్: పారిశ్రామికవాడ గాజువాక పండగ శోభను సంతరించికుంది. సోమవారం తెల్లవారు జామున పారిశ్రామిక వాడ ప్రజలు భోగి సంబరాలు ఉత్సాహంగా, అనందంగా జరుపుకున్నారు. ముఖ్యంగా అపార్ట్ మెంట్‌వాసులు కుటుంబాలు, బంధు మిత్రులతో కలిసి భోగి సంబరాలు జరుపుకున్నారు. గాజువాక ప్రధాన కూడళ్లలో పెద్దపెద్ద భోగి మంటలు వేశారు. తెల్లవారు జామున మొదలైన భోగి మంటలు మధ్యాహ్నం వరకూ మండుతూనే ఉన్నాయి. ఎముకులు కొరికే చలి పులిని తరిమేసేందుకు భోగిమంటల చూట్టూ చిన్నా రు లు చేరి సూర్యని లేలేత కిరణాలు తాకేంత వరకూ మంటల వద్దే వేడిని కాచుకున్నారు. పెద్దలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కోవడంతో పండ్లు ఇచ్చి పుచ్చుకున్నారు. కోలాటాలు, గంగిరెద్దుల సందడలు, రంగవల్లిల మధ్య గొబ్బెమ్మల వాటిట్లో సందడి చేశాయి. కాగా, అగనంపూడి అబిరాం బ్లూ హెవెన్ అపార్ట్‌మెంట్‌లలో రెండొందల కుటుంబాలు భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అపార్ట్‌మెం ట్ ప్రాంగణంలోని లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహానగరంలోని కాంక్రీట్ జంగిల్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటు తున్నాయి.

భక్తులతో కిటకిటలాడిన నృసింహస్వామి ఆలయం



భీమునిపట్నం, న్యూస్‌లీడర్ : భోగి పండుగ సందర్భంగా భీమిలి నృసింహ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాండింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు భక్తులు తీర్ధ ప్రసాదాలు వితరణ చేసారు. భక్తుల రద్దీ ఎక్కువగా వుండడంతో పోలీసులు బందోబస్తు చేసారు.

సాగరతీరంలో ఉత్సాహంగా కైట్ ఫెస్టిల్



బీయ:లో గాలిపటాలు ఎగురవేస్తున్న పెద్దలు, చిన్నారు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : సంక్రాంతి పర్వదినాని పురస్కరించుకొని విశాఖ సాగరతీరం సబ్‌మైరెన్ గ్రౌండ్‌లో సం క్రాంతి సంబరాలు, కైట్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా ఉల్లాసంగా గాలిపటాలను ఎగరవేశారు. చిన్నారుల నృత్యాలతో అహుతులను అలరించారు.ఈ సందర్భంగా నిర్వహ కుడు హుస్సేన్ మాట్లా డుతూ గత ఆరు సంవత్సరాలు నుంచి సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నామని మన సంస్కృతి సంప్రదాయాలు అందరికి తెలియాలని బావితరాల వారికి అందించాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు చెప్పారు. ప్రసో ఈవెంట్స్ సిఇఓ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కైట్ ఫెస్టివల్‌లో అందరికి ఉచి తంగా గాలిపటాలను అందిచినట్టు పేర్కోన్నారు. రంగోలీ స్టాల్స్, ఫుడ్‌స్టాల్స్, కిడ్ క్రాఫ్టస్టాల్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రజలు పెద్దసంఖ్యలో కైట్ ఫెస్టివల్‌లో పాల్గోనిన ఉత్సాహంగా గడిపారన్నారు. ఈ సందర్భంగా కైట్ ఫెస్టివల్‌లో విజేతలగా నిల్చినవారికి ఎపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరావు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో బీశెట్టి వెంకట అప్పారావు , జెసిఐ ప్రతినిధులు, పాల్గొన్నారు.

'చెత్త' పనుల్లో లక్షలు చేతులు మారాయి

వైసీపీ నేత నాగిరెడ్డి



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న నాగిరెడ్డి

గాజువాక, న్యూస్‌లీడర్: చెత్తను శుద్ధి చేసే డ్రై రిసోర్స్ సెంటర్ నిర్మాణంలో లక్షలాది రూపాయలు చేతులు మారాయని వైకాపా గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం పెదగంట్యాడ డ్రైరిసోర్స్ సెంటర్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా 13రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎక్కడో ప్రజలకు దూరంగా నిర్మించాల్సిన డ్రై రిసోర్స్ సెంటర్‌ను పెదగంట్యాడలో నిర్మించేందుకు టిడిపి నాయకులు పెద్దఎత్తున కమిషన్లు నొక్కేశారన్నారు. లక్షలాది రూపాయలు చేతుల మారిన వైనాన్ని ఇప్పుడు కాంట్రాక్టర్లు బహిర్గతం చేస్తున్నారన్నారు. ప్రజా సేవ చేస్తారని ఓట్లేస్తే ఆరోగ్యంగా బతికే అవకాశాన్ని సయితం హరించేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో ఎక్కడా అనుమతించని చెత్తశుద్ధి ప్లాంట్‌ను ఇక్కడ నిర్మించడంలో టిడిపి అవినీతి దుర్గంధం 52వ వార్డు మొత్తం వెదజల్లుతుందన్నారు. 52వ వార్డు మాజీ కార్పొరేటర్ అనేక భూకబ్జాలకు పాల్పడుతున్నా కనీస చర్యలు తీసుకోక పోవడం దురదృష్టక రమన్నారు. త్వరలోనే అన్ని పార్టీలను కలుపుకొని చెత్త డంపింగ్ యార్డ్‌ను తరలించేందుకు ఉద్యమాన్ని రూపకల్పన చేస్తామన్నా రు. ప్రజలు 13రోజులుగా ధర్నాలు, నిరాహార దీక్షలు చేస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కనీసం పట్టించుకోకుండా సంక్రాంతి సంబరాల్లో మునిగి తేలుతు న్నారన్నారు. ప్రజల డబ్బుతో పండగలు చేస్కోవడం టిడిపికి తగదన్నారు. ప్రజా డబ్బుతో ప్రజా ప్రతినిధులు పండగలు చేస్కొని ప్రజల కోసం చేస్తున్నామని ఫోజులిస్తున్నారన్నారు. అం తకు ముందు నాగిరెడ్డి డంపింగ్ యార్డ్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. పార్టీ నాయకులతో కలిసి పాదయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పల్లా చినతల్లి, ఎం పరదేశి తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

విశాఖపట్నం

మంగళవారం 15-1-2019

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు పుష్య మాసం శుక్ల పక్షం

నవమి రా.12-46 వరకు
అశ్వని మ.1-57 వరకు
వర్జ్యం ప.9-46 నుండి 11-26 వరకు మరల
వర్జ్యం రా.11-39 నుండి 1-16 వరకు
దు.ము: ప. 8-41 నుండి 9-35 వరకు
పు.దు.ము. రా. 10-40 నుండి 11-46 వరకు
రా.కా. మ. 2-42 నుండి 4-24 వరకు

మోదీ రాజకీయ జూదం

ప్రధాని నరేంద్ర మోదీ బాగా అప్రమత్తమయ్యారని ఈబీసీ రిజర్వేషన్ల బిల్లు చెప్పకనే చెప్పింది. ఆయ న ఇటువంటి కానుకలు ఇంకా మరికొన్ని ప్రకటిస్తారని కేంద్రంలోని అధికార వర్గాలు చెబుతున్నాయి. బడ్జెట్ సం దర్భంగానో, ఇంకా ముందుగానో ఈ నిర్ణయాలు వెలువడవచ్చు. మోదీ ఇలా ఉన్నట్టుండి ప్రజాకేంద్రక విధానాల వైపు మళ్లడానికి వేరే కారణం ఏమీ లేదు. ఆయన ఓటు బ్యాంకు పునాదు లు కదిలిపోతున్నాయని మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ఎన్నికలు రుజువుచేశాయి. ఆయ నకు అండగా ఉంటూ వచ్చిన వ్యాపారవర్గాలు, అగ్రవర్ణా లు దూర మయ్యాయని ఈ ఎన్నికల ఫలితాలతో అర్థమైంది. అంతకుముందు వివిధ రాష్ట్రాల్లో జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో బీజేపీ వరుస పరాజయాలను చవిచూస్తూ వచ్చింది. ఎంతో గొప్పగా చెప్పుకున్న మధ్య భారత పెత్తనం సైతం చేజారిపోయింది. ఇప్పుడా పార్టీ పాలించే పెద్ద రాష్ట్రాలు యూపీ గుజరాత్, మహారాష్ట్ర, అసోం, హర్యానా, బీహార్‌లు మాత్రమే. మిగిలి నవన్నీ రాష్ట్రాలుగా మారిన కేంద్రపాలిత ప్రాంతాలు. సంఖ్యకు చాలా రాష్ట్రాల పేర్లు చెప్పవచ్చు కానీ అక్కడ మొత్తంగా ఉన్నది 25 లోక్‌సభ స్థానాలలోపే. అందువల్ల మనుగడ ముప్పులో పడిందని నరేంద్ర మోదీకి అర్థమవుతున్నది. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ, పెట్రో ధరలు.. వంటి సీతయ్య నిర్ణయాలు మధ్య తరగతిని బాగా నొప్పించాయని గత రెండేండ్ల అనుభవా లు చెబుతున్నాయి. ఎవరినీ సంప్రదించకుండా, పర్యవసానాలు యోచిం చకుండా తీసుకున్న ఈ నిర్ణయాల వల్ల మేలు కంటే కీడే ఎక్కువగా జరిగింది. ఆయన చెప్పిన ఆర్థిక క్రమశిక్షణ రాలేదు. నల్లధనం అరికట్టడం అన్నది ఆచరణలో జరుగలేదు. ధన రాజకీయా లు ఆగలే దు. కశ్మీర్‌లో ఉగ్రవాదం సద్దుమణగలేదు. ఇవిగాక నరేం ద్ర మోదీ కేంద్రంలోని అన్ని వ్యవస్థలను కాషాయీకరణ చేస్తున్నారన్న విమర్శలు ఎక్కువయ్యాయి. సీబీఐ మును పెన్నడూ లేనంత భ్రష్టుపట్టిపోయింది. సీబీఐ ఎప్పుడూ రాజకీయ పనిముట్టుగా పనిచేసేదే. కాంగ్రెస్ కూడా దానిని అందుకే ఉపయోగించిం దన్నది వాస్తవం. ఇప్పుడు దానిని మరింత నగ్నంగా నడి బజారుకీడ్చారు ప్రధాని నరేంద్ర మోదీ. ఉన్నత న్యాయస్థానాల నియామకాలపై రచ్చ అందరికీ తెలిసిన విషయమే. తమకు ఇష్టం లేని వారి నియామకాన్ని మాసాల తరబడి ఆపడం, వేధించడం చూశాం. బ్యాంకులు, ఆర్బీఐ ఆగ మాగం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వంలోని అనేకమంది ఉన్నతాధికా రులు, సలహాదారులు రాజీనామాలు చేస్తున్నారు. యూజీసీ పరిస్థితి ఏమవుతుందో తెలియదు. ఆకాశవాణి బాగుపడింది కానీ, వారం వారం మోదీ ఉపన్యాస పటిమకు వేదికగా మారింది. ప్రధా ని అయిన తొలిసారే దాదాపు రెండువేల కోట్లకుపైగా ఖర్చుచేసి 85 దేశాలు తిరిగిన నాయకుడు దేశ చరిత్రలో మొదటివారు మోదీయే కావచ్చు. వాటివల్ల కలిగిన ప్రయోజనం ఎంతన్నది ప్రశ్నార్థకం. అవినీతి గురించి ఆయనను ఎవరూ విమర్శించలేరన్న భావనను రాఫెల్ యుద్ధ విమానాల ఒప్పందం మట్టిలో కలిపింది. మోదీ విధానాలు పై వర్గాలకు తప్ప ఎవరికీ ఉపయోగప డలేదన్న భావన బలపడుతూ వచ్చింది. అందుకే మోదీ పట్ల తిరస్కారం మొదలైం ది. మూడు రాష్ట్రాల ఫలితాలు ఒక హెచ్చరిక. అంతకుముందు సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా ఆయన ఎదురు గాలిని ఎదుర్కొన్నారు. అందుకే ఆయనకు మూలాలు గుర్తొచ్చాయి.

రీడింగ్ రూమ్

33 ఏళ్ళకు మళ్ళీ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ!



రామతీర్థ
9849200385

అలనాడు 1980ల్లో ఎన్‌టిఆర్ ప్రభుత్వం అటు మద్య నిషేధం, ఇటు అకాడెమీల రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. అకాడెమీలను తెలుగు విశ్వ విద్యాలయం పరిపాలనా వ్యవహారాల్లో భాగం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. మద్య నిషేధం పై కొద్ది కాలంలోనే సమీక్ష జరిగి, దాన్ని తొలగిం చారు, అది రెవెన్యూకి , ప్రభుత్వాదాయానికి సంబం ధించిన విషయం కావడం వల్ల సత్వర నిర్ణయం తీసుకున్నారు అనుకున్నా, తరువాత, వచ్చిన ఏ ప్రభుత్వమూ కూడా రాష్ట్రంలో సాహిత్య, సంగీత, నాటక అకాడెమీలు ఏర్పాటు అవసరం అని భావిం చలేదు. అది వారికి ఎన్నికలలో కలిసి వచ్చే అంశమూ కాదు. కానీ జాతి సాహిత్య సాంస్కృతిక స్థాయికి చా అవసరమైన ప్రబుత్వ కట్టుబాటు, అంకిత భావనా. ఇది లేక పోతే ఏమి నష్టం జరగాలో, అదే తెలుగు వారికి గత 35 ఏళ్లుగా జరుగుతున్నది.

అలా 1956 తరువాత, దక్షిణాది రాష్ట్రాల్లో అటు కేరళ,1961లో కర్నాటకలో ఏర్పడ్డ ఆ రాష్ట్రాల సాహి త్య అకాడెమీలు నేటికీ అరవై ఏళ్ళు పై బడి పని చేస్తూ ఉండగా, మనం తెలుగు ప్రజలం మాత్రం, మన పని రాజకీయ వర్గాల పుణ్యమాని మధ్యలోనే గండి కొట్ట బడి, గత మూడున్నర దశాబ్దాలుగా, సాహిత్య అనాథ లుగా బతుకుతూ వచ్చాము. తెలుగు విశ్వ విద్యాల యం ప్రకటించే వార్షిక పురస్కారాలు కొంత లోటు దీర్చినా, కొందరి పేర్ల పై వారి కుటుంబ సభ్యులు, తెలుగు విశ్వ విద్యాలయ నిర్వహణలోజరిగేలా ఎండో మెంట్‌లు ఇచ్చి "ధర్మ నిధి పురస్కారాలు" అంటూ కొంత కార్యక్రమాలు జరిగినా, అవేవీ కూడా, ఒక రాష్ట్ర సాహిత్య అకాడెమీ స్థాయిని చేరుకునే అంశాలు కావు.

పూర్తిగా తెలుగు సాహిత్య, సాంస్కృతిక సమా జం ఎటువంటి ప్రభుత్వ గుర్తింపు, మద్దతు, లేకుండా 1985 నుంచీ 2019 వరకూ అవస్థలు పడుతూనే ఉన్నది. ఈ నేపథ్యంలో చంద్ర బాబు ప్రభుత్వం, రెం డేళ్ల కిందట,లో ఒక భాషా దినోత్సవం నాడు, ఏడు అకాడెమీలు ఏర్పాటు చేస్తాము అని ప్రకటించింది. గత ఏడాది నాటక అకాడెమీ ఏర్పాటు చేశారు. ఈ ఏడా ది, సాహిత్య, సంగీత అకాడెమీలకు కూడా ఛైర్మన్ లను ప్రకటించారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ రాష్ట్ర సాహిత్య అకాడెమీ అధ్యక్షులుగా, వందేమాతరం శ్రీనివాస్ సంగీత అకాడెమీ ఆధ్యక్షులుగా జానపద కళలు అకాడెమీకి పొట్లూరి హరికృష్ణ అధ్యక్షులుగా నియమితులయ్యారు.

తెలుగు సాహిత్యంలో ఎనభై ఏళ్ల వయసు లో, నిరంతర శ్రమ, సాహిత్య రచన, అనువాదాలు, సాహిత్య వ్యాసాలు, వెలువరిస్తూ, తన కృషికి తగు గుర్తింపులు పొందుతూ వస్తున్న సృజనశీలిగా, ఇనాక్ గారి ఎం పిక, ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీ అధ్యక్షులుగా సరైనది. క్రియాశీలకంగా ఎన్నో పదవులు నిర్వహిం చిన అను భవశాలిగా కొలకలూరి ఇనాక్ గారి మార్గ దర్శకత్వంలో, కొలువు దీరే ఈ అకాడెమీ ముందర పనుల దొంతర ఉన్నది. ఇతర దక్షిణాది రాష్ట్రాల సాహిత్య అకాడెమీలతో పోలిస్తే, మనం మూడున్నర దశాబ్దాలు వెనుకబడి ఉన్నాము. అరవై ఏళ్ళకు మిం చిన నిరంతర కృషి, సమష్టి భాగస్వామ్యం, ప్రభు త్వాల మద్దతుతో అటు కర్నాటక, ఇటు కేరళ అకాడె మీలు కూడా చాలా ప్రగతి సాధించిన సందర్భంలో, ప్రస్తుతం తెలుగు సాహిత్య అకాడెమీ రూపొంది, తన కార్యక్రమ ప్రణాళికను సిద్ధం చేసుకోవలసి ఉన్నది.

దీనికై ముందర, అకాడెమీ ఏర్పడగానే, రచయి తల బృందాలు, అటు కర్నాటక, ఇటు కేరళ రాష్ట్రాల కు అధ్యయన యాత్రలుగా వెళ్ళి, అక్కడ, ఈ ముప్పై అయిదేళ్లుగా, జరుగుతూ వచ్చిన ప్రగతిని ఆకళింపు చేసుకోవాలి. ఈ రెండు రాష్ట్రాల్లో అకాడెమీలు డిజిట ల్ ప్రతులుగా సాహిత్యాన్ని భద్రపర్చడంలో ముం దంజ వేశాయి.

రచయితలకు గుర్తింపులు, ప్రయాణ / పరిశోధన గ్రాంట్ లు, పురస్కారాలు, అందించడంలో మంచి కృషి చేస్తున్నాయి. అనువాద లక్ష్యాలను ఖరా రు చేసుకుని కూడా తమ భాషా సాహిత్యాలు, తగు సమయంలో దేశంలో ఇతర భాషలకు, ఆంగ్లంలోనికి చేరేలా పని చేస్తున్నారు.

2015లో కన్నడ సాహిత్య అకాడెమీ అయిదు గురు రచయితలకు జీవిత సాఫల్య పురసక్రాలు ప్రదా నం చేసింది. ఏదో ఒక సాహిత్య ప్రక్రియకు ఒక ఏడాది కాకుండా, భిన్న సాహిత్య శాఖల్లో తమ వార్షిక పురస్కారాలను ప్రకటిస్తున్నది. అలా చూసుకుంటే, ఏకంగా పదహారు మంది రచయితలకు సాహిత్య విశిష్ట పురస్కారాలు అందచేసింది. కవిత్వం, నవల, కథానిక, నాటకం, వ్యాసం, యాత్రా సాహిత్యం, ఆత్మ కథ, సాహిత్య విమర్శ, బాల సాహిత్యం, సైన్స్ సాహి త్యం, కాల్పనికేతర అనువాదం, సాహిత్య అనువాదం , కొత్త రచయిత తొలి రచనకు పురస్కారం , ఇలా కన్నడ సమాజం, తమ భాషా, సాహిత్య ప్రతిభావం తులను గుర్తించి ప్రోత్సహిస్తున్నది. ఇవి కాకుండా ఎండోమెంట్ అవార్డులుగా అచ్చులో ఉన్న పుస్తకానికి సహాయాలు, అలాగే, నవల, ఆత్మకథ, సాహిత్య విమర్శ, సృజనాత్మక అనువాదం, తొలి రచనకి అవార్డ్, కన్నడ నుంచి ఇంగ్లీష్ కి అనువాదం, ఇలా దాదాపు ఇరవై మూడు రంగాల్లో సాహిత్య ప్రగతి, పరిణామ దశలకు తాను ప్రోత్సాహ వేదికగా నిలుస్తున్నది. ఒక ఏడాదికి, , ఒకరికే అవార్డ్ అనే రోజులు, పోయాయి. బహుళ రూపాల్లో సాహిత్య రచన, సమాజాన్ని చిత్రించే రోజు ల్లోకి వచ్చాము. ఆ రూపాలనాన్నిట్నీ ఇతర అకాడెమీ లు గుర్తిస్తున్నట్టే, మనం కూడా చేయాలి. అనువా దాలు రియల్ టైమ్ లో అంటే, ఒక మంచి రచన వచ్చిన రెండు మూడేళ్లలో జరిగేలా, అక్కడి అకాడె మీలు శ్రద్ధ తీసుకుంటున్నాయి. ఇదీ మనమూ పాటించవలసిన మంచి క్రమశిక్షణ.

కన్నడ దేశంలో, ఈ సాహిత్య అకాడెమీ మాత్రమే కాకుండా, కన్నడ అనువాద పరిషత్ కూడా ఉన్నది. కర్నాటక సాహిత్య అకాడెమీ ని దిరెక్టరేట్ ఆఫ్ కన్నడ మరియు కల్చర్ శాఖ ప్రభుత్వ నిధులతో అటానమస్ సంస్థగా నడుపుతున్నారు. 1961 నుంచీ ఈ సంస్థ పనిచేస్తున్నది. ట్రావెల్ గ్రాంట్లు, సెమీనార్లు, వర్క్ షాపులు, సాహిత్య షార్ట్ ప్రెస్ గ్రాంట్స్, యువ కవి సమ్మేళనాలు వీరి సాధారణ వార్షిక కార్యక్రమా లుగా రాష్ట్రం అంతటా జరుగుతున్నాయి.

1956 నుంచి త్రిస్సూర్ లో కేరళ సాహిత్య అకాడెమీ పనిచేస్తున్నది. ఇది కూడా అటానమస్ సంస్థ. పాలన వ్యవహార మండలి రచయితలతో కూడి ఉండగా, ఆర్థిక మండలి, జిల్లా కలెక్టర్ నియంత్రణ లో పనిచేస్తున్నది.

సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రతినిధులు కూడా ఈ సభ్య మండలి లో ఉంటారు. సాహిత్య చక్రవలం మాసపత్రిక, సాహిత్య లోకం ద్వైమాసిక పత్రిక, అలాగే, మలయాళం లిటరేచర్ సర్వే నై ఒక త్రైమాసిక ఆంగ్లంలో నడుపుతున్నారు. మలయాళం, ఇంగ్లీష్‌లో విరివిగా సాహిత్య అకాడెమీ పుస్తక ప్రచురణలు చేస్తున్నది. ఏడాదికి ఎనిమిది మంది సాహిత్య వేత్తలకు పురస్కారాలు అందచేస్తు న్నది. కవిత్వం, నవల, కథ, నాటకం, సాహిత్య విమర్శ, ఆత్మకథ, జీవిత కథ, యాత్రా సాహిత్య, బాలల సాహిత్యం, హాస్య రచనలు, భాషా శాస్త్ర రచనలు, అనువాదం, అలాగే, జీవితకాల సాహిత్య రంగా సేవలకు గాను



అయిదుగురుకి ప్రత్యేక అవార్డు లు, వీరు 2016లో ప్రకటించారు.

ఇందుకై, విశ్వవిద్యాల వైస్ ఛాన్సలర్‌గా పని చేసి, దశాబ్దాల బోధనానుభనుభవం, పాలనాను భవం గల వారు, పలు గుర్తింపులు, గౌరవాలు పొందిన సీని యర్ రచయిత, ఉదార దృష్టి గల ఆచార్య కొలకలూరి ఇనాక్, ఆంధ్రప్రదేశ్ సాహిత్యాకాడెమీ అధ్యక్షులుగా, వారు, వారి బృందం ముందరున్న కార్య సంభరిత సదవకాశాలు, తెలుగు జాతి గర్వించేలా , ఫలితాలు అందించాలని, అస్తిత్వం కోల్పోయిన మూడున్నర దశాబ్దాలకు తిరిగి ఏర్పడ్డ సాహిత్య అకాడెమీకి తెలుగు ప్రజలు సంక్రాంతి శుభాకాంక్షలు అందిస్తున్నారు.

పూర్ణకుంభం లోగో గా గల మన రాష్ట్ర సాహిత్య అకాడెమీ, కళా భవన్ సైఫాబాద్ నుంచి పని చేసింది. ఈ లోగో మనం ఇప్పుడు కూడా వాడుకోవ చ్చును. ఇలా ఎన్నో సాహిత్య సంక్రాంతులకు మళ్ళీ వీరు శ్రీకారం చుట్టి, సాహిత్య, సామాజిక సర్వతోముఖ వికాస హేతువులుగా, వీరి ఆచరణ ఉండాలని హృదయపూర్వకంగా ఆశిస్తున్నారు.

చిరు ధాన్యాల ఆహారంతో బోలెడు లాభాలు..!



పూర్వం మన పెద్దలు చిరు ధాన్యాలను ఎక్కువగా తినేవారు. అందుకే వారు ఎంతో ఆరోగ్యంగా ఉండే వారు. ఒక్కొక్కరు 100 ఏళ్లకు తక్కువ కాకుండా జీవించే వారు. కానీ ఇప్పుడు మన ఆహారపు అల వాట్లు, జీవన విధానం వల్ల మన ఆయుర్దాయం రోజు రోజుకీ తగ్గిపోతున్నది. మనం ఎక్కువగా పాలిష్ చేయ బడిన బియ్యం తినడం వల్లే సమస్యంతా వస్తున్నది. అందుకు బదులుగా చిరు ధాన్యాలను వారంలో కనీసం 3 రోజులు తినడం అలవాటు చేసుకోవాలి. దాంతో పోషకాలే కాదు, ఆరోగ్యం కూడా లభిస్తుంది.

చిరు ధాన్యాలను తృణధాన్యాలు, సిరి ధాన్యాలు అని కూడా అంటారు. కొర్రలు, రాగులు, సామలు, అరికలు, వరిగలను సిరి ధాన్యాలు అంటారు. ఐదు రకాల సిరి ధాన్యాలు అని కూడా అంటారు. ఇవి వేరే దేశంలో ఎక్కడా కనిపించవు. భారతదేశంలోనే కనిపిస్తాయి. అయితే ఇవి వందల ఏళ్ల క్రితం ఆఫ్రికా నుంచి వచ్చాయని అంటుంటారు. ఇప్పుడిప్పుడు జనాల్లో వస్తున్న అవగాహన వల్ల సిరి ధాన్యాలకు ఆదరణ లభిస్తున్నది. కానీ లభ్యత చాలా తక్కువగా ఉండటం వల్ల డిమాండ్‌కు తగిన సిరి ధాన్యాలు అంద డం లేదు. సాగుకూడా చాలా సులభంగా ఉంటుంది. ఉదాహరణకు కిలో వరి పం డించడానికి 8 వేల లీటర్ల నీరు అవస రమైతే కిలో కొర్రలు పండించడానికి 200 లీటర్ల నీరు సరిపోతుంది. 75 రోజుల్లోనే చేతికొచ్చే సిరి ధాన్యాలు చాలా ఉన్నాయి.

మనం ఇప్పుడు తింటున్న తిండి ఏంటి? ఏ ఒక్కదాంట్లో పోషక విలువలు ఉండవు. అంతా ప్రాసెస్డ్ ఫుడ్డే. నిల్వ సరిగా ఉండదు. పొద్దున లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకునే దాకా ఒక రకంగా మనం విషాహారాన్నే తింటున్నాం. దీనికంతటికీ కారణం మన జీవనశైలే. సంపూర్ణమైన ఆరోగ్య జీవితాలు పొందాలి అంటే మనం కచ్చితంగా సిరి ధాన్యాల వైపు అడుగులు వేయాల్సిందే. తిరిగి పూర్వీకుల ఆహార పద్ధతులు అవలభించడమే. మనం ఆరోగ్యంగా, శక్తివంతం గా ఉండాలంటే ఆహారంలో కార్బో హైడ్రేట్స్, ప్రొటీన్స్, కొవ్వులు, మినరల్స్, మైక్రో న్యూట్రిషి యంట్స్ సమపాళ్లలో ఉండాలి. ఇప్పుడు మనం తీసుకుంటున్న ఆహారంలో ఇవి అస్తవ్యస్తంగా ఉంటున్నాయి.

పాలిష్ చేయబడిన బియ్యంలో మొత్తం కార్బొహైడ్రేట్లే ఉంటాయి. ఫైబర్ ఉండదు. ఇక మనం తింటున్న జంక్ ఫుడ్‌లో కొవ్వులు మాత్రమే ఉంటాయి. ఎలాంటి పోషకాలు ఉండవు. దీనివల్ల పోషకాహార లోపం వస్తున్నది. అలా కాకుండా ఉండాలంటే, మన పూర్వీకుల మాదిరిగా మనం కూడా ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉండాలంటే సహజమైన పోషకాలు లభ్యమయ్యే సిరిధాన్యాలు తీసుకోవాలి.

దిన ఫలాలు

మంగళవారం -15-1-2019

మేషం: పొదుపు పథకాలపై దృష్టిని సారిస్తారు. పరపతి కలి గినవారితో పరిచయాలు ఉపకరిస్తాయి. విందువినోద కార క్రమాలలో పాల్గొంటారు. చిరుతిండ్లను ఇష్టపడతారు.

వృషభం: సమస్యలు తగ్గుముఖం పడతాయి. కళాసాం స్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు. టీంవర్క్‌ను, టీం స్పిరిట్‌తో పూర్తిచేస్తారు. సమతుల్యత లోపించకుండా చూసుకోవాలి.

మిథునం: అవసరాలకు తగినంతగా ధనాన్ని సమకూర్చు కోగలుగుతారు. జీవితభాగస్వామితో స్వల్పమైన వాగ్వివాదా లు చోటు చేసుకుంటాయి. ప్రయాణాలలో కాలయాపన.

కర్కాటకం: చురుకుదనాన్ని కలిగి ఉంటారు. క్రమశిక్షణా యుతమైన జీవితాన్ని అలవరచుకోవడానికి శ్రీకారం చుడ తారు. దురభ్యాసాలకు దూరంగా ఉంటారు.

సింహ: పొదుపు పథకాలపై దృష్టిని సారిస్తారు. పనులను విజయపథంలో నడిపించడానికి పట్టుదలను కలిగి ఉంటా రు. నూతనమైన ఉద్యోగావకాశాలపై దృష్టిని సారిస్తారు.

కన్య: సంఘంలో గౌరవమర్యాదలు పెంపొందుతాయి. పాత ఋణాలను కొంతవరకు తీరుస్తారు. లలితకళలలో ప్రాధాన్య తను కలిగినవారికి అవకాశాలు కలిసొస్తాయి.

తుల: ఆచితూచి వ్యవహరిస్తారు. అయినప్పటికీ మానసికంగా, శారీరకంగా ఒత్తిడికి లోనవుతారు. పరపతిని ఉపయోగించి పనులను సానుకూల పరచుకోగలుగుతారు.

వృశ్చికం: నూతన వస్తువస్త్రాలను కొనుగోలు చేస్తారు. పరు గుపెట్టి పాలు త్రాగేకన్నా నిలబడి నీళ్ళు త్రాగడమే మేలని భావిస్తారు. అనుమానాస్పదమైన వ్యవహారాలకు దూరంగా ఉంటారు.

ధనుస్సు: నిజమైన ప్రేమాభిమానాలను కనబరచే వారిని గుర్తించగలుగుతారు.. అభిరుచికి తగిన విధంగా ఆహారాన్ని స్వీకరించగలుగుతారు.. ఓర్పు కలిగి ఉంటారు.

మకరం: ఏకాంతాన్ని కోరుకుంటారు. ఇంచుమించుగా ప్రతి విషయంలోనూ ఎంతోకొంత అనుకూలతను సాధిస్తారు. వ్యాపార విస్తరణ కార్యక్రమాలలో వేగాన్ని పెంచుతారు.

కుంభం: మిత్రబృందంలో కూత్తవారికి చోటు కల్పిస్తారు. భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకొని కొన్ని పెట్టుబడులను మదుపు చేస్తారు. మీ ఊహలను అర్థం చేసుకోవడం కష్టసాధ్యం.

మీనం: ఒకే సమయంలో అనేకాంశాలను సానుకూల పరచు కోవడానికి అవిశ్రాంతిగా ప్రయత్నిస్తారు. ద్రవపదార్థాలను ఎక్కువగా సేవిస్తారు. ప్రత్యర్థివర్గంపై విజయాన్ని సాధిస్తారు.

చేతుల శుభ్రానికి సోపెన్



అతిసార వ్యాధితో బాధపడుతూ మరణి స్తున్న శిశువుల సంఖ్య రోజు రోజుకూ పెరిగి పోతున్నది. వీరి ప్రాణాలను కాపాడేం దుకు ఇద్దరు మహిళలు చాలెంజ్‌గా తీసుకున్నారు. వారి కోసం ఒక ఉత్పత్తిని తయారు చేశారు. అతిసార వ్యాధి మన దేశంలోని చాలామంది శిశువుల ప్రాణాలు బలిగొంటున్నది. ఈ రకంగా యేడాదికి సుమారు 13 శాతం మంది చని పోతున్నారు. వారు కూడా ఐదు సంవత్సరాల్లోపు బాల లే. వీరికి ఈ వ్యాధి రావడానికి కారణం వారి తల్లి దండ్రులేనంటున్నారు వైద్య నిపుణులు. ఎక్కువమంది పిల్లలు బహిరంగ ప్రదేశాల్లో తిరిగి, ఆడుకుంటూ చేతులు కడుక్కోకుండానే ఇంట్లోకి ప్రవేశిస్తారు. ఆకలి అవ్వడంతో చేతుల శుభ్రత గురించి పట్టించుకోకుండా భోజనం ఆరగించే స్తారు. సబ్బుతో చేతులు శుభ్రపరు చుకోనందువల్ల అతిసార వ్యాధికి గురువుతు న్నారని తెలిసింది. దీనికి పరిష్కారానికి ఇద్దరు మహిళలు నాం ది పలికారు. శు భం, అమానథ్ అనే మహిళలు యూ ఎస్ఏలోని పర్సన్స్ స్కూల్ ఆఫ్ డిజైన్‌లో డిగ్రీ చేస్తుం డగానే ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. మొత్తానికి ప్రాజెక్ట్‌ను పూర్తిచేసి ఒక ప్రాడక్ట్‌ను తయారుచేశారు. దాని పేరే సోపెన్. ఎలా అంటే ఆహారం తీసుకొనే ముందు సబ్బు అవస రం లేకుండా సోపెన్‌తో చేతులను శుభ్రపరుచు కోవాలి. సబ్బులో ఉండే సల్ఫేట్స్, పాథలెట్స్, పారా బెన్స్, ఈడీటీఏలాంటి హానికర పదార్థాలు ఇందులో ఉండవు. కాబట్టి ఇది ఆరోగ్యానికి కూడా హాని చేయదు. ఈ పెన్‌తో రాసి కొన్ని గోరువెచ్చని నీళ్లతో చేతిని కడిగితే సరిపోతుంది. ప్రస్తుతానికి అమె రికాలో ఇది దొరుకుతున్నది. త్వరలోనే భారతదేశం లోని అతిసార వ్యాధితో బాధపడే పిల్లలకు పంపిణీ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. అంతేకాదు.. పేద కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని తక్కువ ధరకే అందుబాటులోకి తెచ్చారు. సోపెన్‌ని వాడితే పిల్లల ఆరోగ్యం సరిగా ఉంటుందని వారు పేదప్రజలకి భరోసా కల్పిస్తున్నారు.

చరిత్రలో ఈరోజు -15



1887 : ప్రముఖ హేతువాద రచయిత, సంఘసం స్కర్త త్రిపురనేని రామస్వామి జననం (మ.1943).

1915 : ప్రముఖ తెలుగు రచయిత, చాసోగా అంద రికీ సుపరిచితుడు చాగంటి సోమయాజులు జననం (మ.1994).

1929 : హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మరియు ఆంధ్ర ప్రదేశ్ గవర్నరుగా పనిచేసిన రాంలాల్ జననం (మ.2002).

1934 : భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధాన ఎన్నికల కమీషనర్ వి.ఎస్.రమాదేవి జననం (మ.2013).

1940 : వాడుక భాష ఉద్యమ పిత గిడుగు రామ మూర్తి మరణం (జ.1863).

1967 : తెలుగు సినిమా నటి భానుప్రియ జననం.

1998 : పూర్వ తాత్కాలిక ప్రధానమంత్రి గుల్జారీలాల్ నందా మరణం (జ.1898).

1929 : అమెరికాకు చెందిన పాస్టర్, ఉద్యమ కారు డు మార్టిన్ లూథర్ కింగ్ జననం (మ.1968). మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ (జనవరి 15, 1929 – ఏప్రిల్ 4, 1968) అమెరికాకు చెందిన పాస్టర్, ఉద్యమకారుడు మరియు ప్రముఖ ఆఫ్రికన్–అమెరికన్ పౌరహక్కుల ఉద్యమకారుడు. ఇతడి ముఖ్య ఉద్దేశం అమెరికాలో పౌర హక్కులను కాపాడడంలో అభివృద్ధి సాధించడం, మరి యు ఇతడిని మానవహ క్కుల పరిరక్షణా ప్రతినిధిగా నేటికినీ గుర్తింపు ఉంది. ఇతను బాప్టిస్ట్ మినిస్టర్ కూడాను. ఇతను పౌరహక్కుల రక్షణా ఉద్యమం ద్వారా తన ప్రస్థానం మొదలెట్టాడు. ఇతడు 1955 మాంట్‌గొమరీ బస్సు నిరసనకు ప్రాతినిధ్యం వహిం చాడు, మరియు సదరన్ క్రిస్టియన్ లీడర్‌షిప్ కాన్ఫ రెన్స్ 1957లో స్థాపించుటకు తోడ్పడ్డాడు, ఈ సంస్థకు ఇతను మొదటి అధ్యక్షుడు. 1963 లో వాషింగ్టన్ పై ప్రదర్శన సాగించాడు, ఇక్కడే లింకన్ మెమోరి యల్ మెట్లపై ప్రసిద్ధి చెందిన "నాకూ ఒక కల వున్న ది" అనే ప్రసంగం సాగించాడు. ప్రజలలో పౌరహ క్కుల గురించి చైతన్యం కల్పించాడు. తద్వారా తాను మంచి వక్తగా, సాంఘీక సంస్కర్తగా అమెరికాలో చరిత్ర సృష్టించాడు. 1964లో, అతి పిన్న వయస్సు లో నోబెల్ పురస్కారం పొందిన వ్యక్తిగా ఖ్యాతినా ర్జించాడు. ఇతని ఈ పురస్కారం తన రేషియల్ సెగ్రిగే షన్ మరియు జాతివాదం జాతి వివక్ష లపై వ్యతి రేకంగా సాగించిన కృషికి, ఆ కృషిలో అవలంబించిన పౌర నిరాకరణ మరియు అహింస వంటి శాంతియుత పద్ధతులకు గాను లభించింది. 1

మహాభారతం

కర్ణుని సైన్యాధిపత్య పట్టాభిషేకం

రెట్టించిన ఉత్సాహంతో అతన్ని అనుసరించింది. మకర వ్యూహ రచన చేపట్టాడు కర్ణుడు. దాని తుండ స్థానంలో అతనున్నాడు. శకుని, ఉలూకుడు వ్యూహం నేత్ర ప్రదేశాల్లో ప్రవేశించారు. శిరఃప్రదేశంలో అశ్వ త్థామ, కంఠస్థానంలో దుర్యోధనుడు నిలుచున్నారు. అల్లంత దూరం నుంచి ఆ వ్యూహ రచన గమనించి అర్జునుని ఇలా హెచ్చరించాడు ధర్మరాజు."చూశావా అర్జునా! అపూర్వ వ్యూహం నిర్మించి అహంకారావేశం తో విర్రవీగుతున్నాడు కర్ణుడు. వాణ్ణి నువ్వే తుత్తుని యలు చెయ్యాలి. నిన్ను ఎదుర్కొని పోరాడ గలవాడు వాడొక్కడే! వాణ్ణి నువ్వు అంతమొందించాలి. ఆ మకరవ్యూహాన్ని ఛిన్నాభిన్నం చెయ్యాలి"

"తప్పకుండా" అన్నాడు అర్జునుడు. అర్ధచంద్రా కార వ్యూహరచన చేసి, మధ్య భాగంలో తానే ప్రవే శించాడు. ఉభయపక్షాలు తలపడ్డాయి. ఘోరసం గ్రామం ప్రారంభమయింది. కర్ణుణ్ణి ముందు నకులుడు ఎదుర్కొన్నాడు."కర్ణా! ఇన్నాళ్ళకు నాకు దొరికావు. ఈ యుద్ధానికి నువ్వే కారణం. నిన్ను అంతమొందిస్తేగాని నాకు శాంతి లేదు" అన్నాడు నకులుడు. అతని మాటలకు నవ్వాడు కర్ణుడు."మాటలొద్దు! చేతల్లోకి రా" అన్నాడు. అన్నదే ఆలస్యం డెబ్బయి మూడు బాణాలు ప్రయోగించి నకులడక్కడ ఉన్నదీ లేనిదీ ఎవరికీ కనిపిం చకుండా చేశాడు. కర్ణుని శరపరంపరలో నకులుడికి ఊపిరాడలేదు. అయినా వెనుకడుగు వేయలేదు నకులుడు. నూరు బాణాలు ప్రయోగించి పాండవ సైన్యానికి అపూర్వోల్లాసం కలిగించాడు. ఆ నూరు బాణాలను ఆకాశంలోనే ముక్కలు చేశాడు కర్ణుడు. ఆపై నకులుని విల్లు విరిచాడు. ముప్పయి బాణాలు ఏకధాటిగా ప్రయోగించి నకులుని కదలనివ్వకుండా చేశాడు. రథసారథిని చంపేశాడు. గుర్రాలను నేల కూల్చాడు. చక్ర సంరక్షకులను కూడా అంతమొం దించి, కేతనాన్ని పడగొట్టాడు. నకులుడు వీలు చూసుకుని ఖడ్గాన్ని అందుకున్నాడు. సింహనాదంతో



కర్ణుని మీదకు ఉరికాడు. ఉరకడమే ఆలస్యం నకులుని చేతిలోని ఖడ్గాన్ని ముక్కలు చేశాడు. గదాయుధాన్ని అందుకున్నాడు నకులుడు. దాన్ని కూడా ముక్కలు చేశాడు కర్ణుడు. దాంతో చేసేది లేక వెను తిరిగి పరుగుదీశాడు నకులుడు. పరుగుదీస్తోన్న నకులుణ్ణి అనుసరించి అతని మెడలో విల్లు వేసి ముందుకు లాగి ఇలా అన్నాడు కర్ణుడు.

"నన్ను అంతమొందిస్తేగాని నీకు శాంతి లేదా? మరి అంతమొందించగలిగావా? శత్రువుని అంచనా గట్టి మాట్లాడడం నేర్చుకో! పెద్ద చిన్న తారతమ్యం కూడా తెలుసుకో! పో! పోయి కృష్ణార్జునుల చెంత నిల్చో! ప్రాణాల్ని కాపాడుకో"తనని కర్ణుడు చంపేస్తాడనుకున్నాడు నకులుడు. అయితే చంపక హెచ్చరించి వెళ్ళిపోతున్న అతన్ని చూసి అనేక విధాల పరితపించాడు నకులుడు. పాంచాల వాహినిలో ప్రవేశించిన కర్ణుడు అసంఖ్యాక సైనికుల శీర్షాలు ఖండించాడు.ధర్మరాజుతో దుర్యోధనుడు తలపడ్డాడు. తొమ్మిది బాణాలు గుప్పించాడు. ఆ బాణాలకు సమాధా నంగా పదమూడు బాణాలు ప్రయోగించి దుర్యోధనుణ్ణి గాయపరిచాడు ధర్మరాజు.

మరి నాలుగు బాణాలు ప్రయోగించి రథాశ్వాలను నేల కూల్చాడు. అయిదవ బాణంతో సారథి శిరస్సు ఖండించాడు. ఆరవ బాణంతో కేతనాన్ని కింద పడగొట్టాడు. ఏడవ బాణంతో దుర్యోధనుని చేతిలోని ఖడ్గాన్ని ముక్కలు చేశాడు. తర్వాత మరిన్ని బాణాలు ఒక్కసారిగా ప్రయోగించి దుర్యోధనుణ్ణి గాయపరిచాడు ధర్మరాజు. ఇంకా అక్కడుంటే ప్రాణాలు పోతాయను కుని పరుగుదీశాడు దుర్యోధనుడు. పరుగుదీస్తోన్న దుర్యోధ నుణ్ణి కాపాడదలచి ధర్మరాజుని ఎదుర్కొన్నాడు కర్ణుడు.

వాడవాడలా ఘనంగా సంక్రాంతి సంబరాలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సూచనల మేరకు అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీనూకాంబిక అమ్మవారి దేవస్థానంలో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం ప్రాంగణంలో భోగి మంటలు, కోలాటం, హరిదాసులు, చెక్కభజన, గంగిరెద్దుల సేవ, బుడబుక్కలవాడితో సంక్రాంతి సంబంరాలు హిందూ సంప్రదాయం ఉటిపడ్డేలా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి ఎన్.సుజాత, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొణతాల వెంకటరావు,


సాంప్రదాయ ప్రదర్శనలు చేస్తున్న దృశ్యం

మళ్ల సురేంద్ర, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మాడుగులలో.. మాడుగులలో మోదకొండమ్మవారి సతకంపట్టు వద్ద భారతీ నిర్మాణసేన ఆధ్వర్యంలో సోమవారం భోగిమంటలు ఏర్పాటు చేశారు. మాడుగుల బస్టాండ్ ఆవరణలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంపెక్స్ వద్ద, మోదమాంబ కాలనీలో, హైస్కూలు అర్బన్ కాలనీలో, దసరివీధిలో, రావిచెట్టు జంక్షన్ వద్ద, గవరవీధి నూకాలమ్మ కాలనీ, గణేష్ కాలనీ, జగ్గన్న చావిడి వద్ద, రావిచెట్టు జంక్షన్ వద్ద, కనకరత్నం సినిమా థియేటర్ వద్ద పలుచోట్ల భారీగా భోగి మంటలు ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి నుంచి యువకులు నిద్రపోకుండా ఉత్సాహంగా భోగిమంటలు ఏర్పాటు చేశారు.

బుచ్చెయ్యపేటలో.. ఘనంగా భోగిపండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ప్రతి ఇంటా చిన్నా పెద్ద అనేతారతమ్యం లేకుండా భోగిపళ్లు,నలుగుపిండితో తెల్లవారున తలారా స్నానాలు చేసారు. యువకులు, పెద్దలు, చిన్నారులు ఉత్సాహంగా భోగిమంటలు వేస్తూ చలి కాగారు. భోగి మంటలు వేయడానికి పలువురు యువకులు పాత దుక్కలను, ఎండిన చెక్కలను, చెట్లను మంటలలో వేశారు. గ్రామాలలో చిన్నారులు భోగిమంటలులో పిడకల దండలు వేశారు.చిన్నారులు పతంగులతో ఉత్సాహంగా కనిపించారు.గ్రామాలల్లో సంక్రాంతి సందడి నెలకొంది. ఇంటింటా సంక్రాంతి ముగ్గులుతో గ్రామాలు కళకళలాడుతున్నాయి.

ఎలమంచిలిలో.. సంక్రాంతి పండగలో మొదటి రోజైన భోగి పండగ గ్రామీణ ప్రాంతాలలో ఒక్కొక్క ఇంటిపేరు గల కుటుంబాలు భోగి మంటలు వేయడం ఆనవాయితీ. అయితే దీనికి భిన్నంగా ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెం గ్రామంలో ఊరంతా ఒక్కటై ఒక భోగి మంట వేసి ఉత్సవం చేసుకోవడం ఈ గ్రామస్తుల ఐక్యతను చాటుకుంది. భోగి ముందేరోజే గ్రామంలో గల యువకులందరూ భోగి సామగ్రిని సమకూర్చి తెల్లవారే ముగ్గులు పెట్టించి ఆ ప్రాంగణాన్ని చెరకులు,


శ్రీనూకాంబి దేవస్థానంలో భోగిమంట వేస్తున్న దృశ్యం


కోలాటాలు ప్రదర్శిస్తున్న బాలలు

అరటి గెలలతో అలకరించి గ్రామస్తులంతా మెలుకొలుపులు తిరిగి భోగిపంటను వెలిగించడం సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో పెద్దలు, మహిళలు, యువకులు ఊరంతా హాజరై ఐక్యతను చాటుకున్నారు.

అచ్యుతాపురంలో.. మండల కేంద్రంలో వాడవాడలా అంబరాన్నంటిన భోగి సంబరాలు తెల్లవారుజాము 3 గంటల నుండి చిన్నారులు స్నానాలు చేసి భోగి మంటల వద్ద సంబరాల్లో చిన్నారులు సందడి చేశారు. పూర్వీకుల పెద్దలు సాంప్రదాయాలను గుర్తుకు తీసుకువచ్చారు. చిన్నారులు భోగిమంట వద్ద నృత్యాలు పాటలతో ఆకట్టుకునే విధంగా పూర్వీకుల ఆచారాల కు అనుగుణంగా ఈ సంక్రాంతి కొత్త కళ తీసుకువచ్చి పెద్దలకు అనుగుణంగా చిన్నారులు తెలియజేసినట్లు భోగిమంటల్లో వద్ద చిన్నారులు చలి కాచుకుంటూ మండలంలో ఎక్కడ చూసినా భోగి సంబరాలు చిన్నారుల కేరింతలతో భోగి సంబరాలు అంబరాన్నంటే విధంగా నూతన వస్త్రాలు ధరించి సంక్రాంతి కొత్త కళను తీసుకువచ్చారు.

నూకాలమ్మ సన్నిధిలో సంక్రాంతి వేడుకలు



అనకాపల్లి, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అనకాపల్లి శ్రీనూకాలమ్మ అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటం, హరిదాసులు, చెక్కభజన, గంగిరెద్దుల సేవ, బుడబుక్కల వారిచే సంక్రాంతి శోభను, హిందూ సంస్కృతిని భక్తులకు కళ్లకుకట్టినట్టు చూపించారు. ఆలయ నిర్వహణాధికారి ఎన్.సుజాత, ఆలయసిబ్బంది, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలను తిలకించి పులకరించిపోయారు.

పండగలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

చింతపల్లి ఏఎస్పీ సతీష్‌కుమార్



చింతపల్లి, న్యూస్‌లీడర్

సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కడైనా కోడి పందాలు, జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే తాటతీస్తామని చింతపల్లి ఏఎస్పీ సతీష్‌కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక ముసుగులో అసాంఘిక కార్యకలాపాలైన రేవు పార్టీలు, మద్యం, జూదం పాల్పడి ప్రజలకు ఇబ్బంది కలిగే రీతిలో వ్యవహరించినట్లు అయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. అదే విధంగా సంక్రాంతి, తీర్థ మహోత్సవాల పేరిట కోడిపందాలు, మద్యం, జూదం వంటి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇవి ఎక్కడైనా నిర్వహిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు స్పీడ్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సంక్రాంతి సంబరాలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

కోటవురట్లలో.. వివాదాల జోలికి పోకుండా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని కోటవురట్ల ఎస్సై మధుసూధనరావు కోరారు. పండుగులో పేకాట, కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడిపందాల స్థావరాలపై ప్రత్యేక దాడులు చేపట్టనున్నట్లు చెప్పారు. బెల్టుషాపులు నిర్వహించినా చర్యలు తప్పవన్నారు.

రెండు పశువుల పాకలు దగ్ధం

నాలుగు గేదెలు మృతి- రూ.ఐదు లక్షల ఆస్తినష్టం

చీడికాడ, న్యూస్‌లీడర్: మండలంలోని దిబ్బపాలెం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి వంటిగంట సమయంలో ప్రమాదవశాత్తు రెండు పశువులపాకలు దగ్ధం కాగా ఐదు లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. గ్రామానికి చెందిన పీఏసీఎస్ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు, మధుమంతి శ్రీనులకు చెందిన రెండు పశువుల పాకలు దగ్ధమయ్యాయి. ప్రమాదంలో నాలుగు పాడిగేదెలు మృతి చెందగా మరో రెండు పాడి గేదెల పరిస్థితి విష మంగా ఉంది. తమపై గిట్టనివారు ఈ ప్రమాదానికి కారకులై ఉంటారని బాధితులతో పాటు గ్రామస్తులు పలువురు అనుమానం వ్యక్తం చేశారు. ఈ సంఘటనా స్థలాన్ని పలువురు నాయకులు, అధికారులు సందర్శించారు.

సీనియర్ సిటిజన్లకు వస్త్ర దానం



అనకాపల్లి, న్యూస్‌లీడర్: అనకాపల్లి వయోవృద్ధుల సంక్షేమ సంఘం వారు భోగి సందర్భంగా సోమవారం ఉదయం 350 మందికి చీరలు, దుప్పట్లు, తువ్వాళ్లు, పేదలకు అధ్యక్ష, కార్యదర్శులు కేవీ గౌరీపతి, సనారా, కోశాధికారి విల్లూరి సత్యనారాయణలు అందజేశారు. సంఘ ఉపాధ్యక్షులు పీలా బాబూరావు, సూతాపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు గ్రామస్థులు సహకరించాలి


గ్రామస్థులతో మాట్లాడుతున్న సిఐ రేవతమ్మ

నర్సీపట్నం రూరల్, న్యూస్‌లీడర్

శాంతి భద్రతలు పరిరక్షించేందుకు గ్రామస్థులు సహకరించాలని నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ అన్నారు. చెట్టుపల్లి గ్రామంలో సంక్రాంతి పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళలపై ఎవరు అసభ్యకరంగా ప్రవర్తించినట్లు అయితే షీటీమ్‌కు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో రూరల్ ఎస్సై టి.శ్రీను, సిబ్బంది ఉన్నారు.

జాతీయస్థాయిలో దిబ్బపాలెం విద్యార్థులు



అనకాపల్లి, న్యూస్‌లీడర్: అనకాపల్లి మండల దిబ్బపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు జాతీయ స్థాయి సదరన్ ఇండియా సైన్సు ఫేర్‌లో ప్రత్యేక బహుమతి సాధించారు. బెంగుళూరులో జరిగిన సదరన్ ఇండియా, విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థునులు కె.కోమలాదేవి, ఎస్.మంజుల, గ్రేడ్ టీచర్ బీవీ లక్ష్మి నేతృత్వంలో పర్యావరణ హిత కషాయాలు-వినియోగం - సుస్థిర వ్యవసాయానికి సోపానం ప్రదర్శనతో జిల్లా నుంచి హాజరయ్యారు. జాతీయ స్థాయిలో దీనిని ఎంపిక చేసి బహుమతులను అందించారు.

వీరవల్లి అగ్రహారంలో హైబ్రిడ్ చింత చెట్లు


చింతచెట్టును పరిశీలిస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్: గ్రామీణ ప్రాంతాలలోను, గిరిజన ప్రాంతాలలోను, వేసవి కాలంలోనే చింతపండు పండటం అందరికీ తెలిసిందే. మాడుగుల మండలంలో వీరవల్లి అగ్రహారం గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొండా రాంబాబు పొలంలో 365రోజులూ చింతచెట్టుకు చింతకాయలు కాస్తుండడంతో ఆ ప్రాంతానికి చెందిన రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై దొండా రాంబాబు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా నుంచి ఈ మొక్కలు ప్రత్యేకంగా తెచ్చామని, నాలుగు సంవత్సరాలుగా ప్రతిరోజూ కాయలు కాస్తూ 365 రోజులు మంచి రుచికరమైన చింతపండును అందిస్తుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

సంక్షేమ పథకాల ఘనత టీడీపీదే: శరగడం రాజశేఖర్

ఎన్ఏడి, న్యూస్‌లీడర్: సంక్షేమపదకాలు అందించడంలో దేశంలోనే టీడీపీ ప్రభుత్వముందుందని స్థానిక 43 వార్డ్ టీడీపీ అధ్యక్షుడు సరగడం రాజశేఖర్ పేర్కొన్నారు. ఈసందర్బముగా వార్డులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటమునకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతు ఆర్హులైన ప్రతి ఇంటినుండి ఏదోవక పథకము ద్వారా లబ్ది పోందుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఈపథకాలు రెట్టింపు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల అర్హులైన ప్రతిఒక్కరికీ జన్మభూమి వేధికగా వినతి పత్రాలు ఇచ్చారన్నారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పశ్చిమ నియోజవర్గం శాసనసభ్యుడు పి గణబాబు ఆదేశాల మేరకు పరిష్కరిస్తామని స్థానికులకు భరోసానిచ్చారు. ఎన్నికల్లో ప్రజలకు ప్రజలకిచ్చిన హామీలతోపాటు మరిన్ని పథకాలు ప్రవేశపెడుతున్న ఘనత చంద్రబాబుదని సందర్భంగా గుర్తుచేశారు. వృద్దులు వికలాంగులు పింఛన్ల పెంపుతో పాటుగా అర్హులైన



వారికి ఆసరాగా మరిన్ని పథకాలు చంద్రబాబుతోనే సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ కార్యదర్శి వెంకట్రావు, రంజిత్ కుమార్ జన్మభూమి కమిటీ సభ్యులు మహిళలు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా శోభన్‌బాబు జయంతి

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని విజయరామరాజుపేటలో నటభూషణ్ శోభన్‌బాబు సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారంలో నటభూషన్ శోభన్‌బాబు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభనబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో శోభనా సేవా సమితి సభ్యులు పలకా వరలక్ష్మి, పలకా రాము, పలకా సత్యనారాయణ, బొబ్బిలి గోవింద, బొబ్బిలి అప్పారావు, యల్లంకి సత్తిబాబు, విత్తనాల పోతురాజు, పల్లా కుమార్, పిల్లి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


శోభన్‌బాబు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

15న రాహూసాహెబ్ బుద్ద మహాలక్ష్మినాయుడు తీర్థం

లండన్ డాక్టర్ బీఎం నాయుడు


రాహూసాహెబ్ బుద్ద మహాలక్ష్మినాయుడు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కుటుంబ సభ్యులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: అనకాపల్లి గవరపాలెం సుంకరమెట్ట జంక్షన్ వద్ద గల మున్సిబ్‌గారి బంగ్లా గౌ॥రాహూసాహెబ్ బుద్ద మహాలక్ష్మినాయుడు తీర్థం మంగళవారం సాయంత్రం ఐదుగంటలకు నిర్వహించనున్నట్లు డాక్టర్ బీఎం నాయుడు (లండన్) తెలిపారు. అఖిల భారత గౌరీ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా అనకాపల్లి మున్సిపాలిటీకి ప్రప్రథమ మున్సిపాలిటీ ఛైర్మన్‌గా బాధితులు నిర్వహించిన గౌరవ రాహూసాహెబ్ బుద్ద మహాలక్ష్మినాయుడు శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా వారి పేరిట ఈ ఏడాది స్మృతి వనాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సోమవారం ఆయన వారి అపుహూపమైన పాలరాతి విగ్రహానికి కుటుంబ సభ్యులంతా కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బుద్ద సత్యనారాయణ (రమణాజీ), బుద్ద కృష్ణాజీ, వీఆర్వో బుద్ద మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.


19న వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల జాతర

17న శ్రీగౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు

అధ్యక్ష, కార్యదర్శులు మద్దాల కూర్మారావు, మద్దాల ఆర్వీ చలపతి నాగేశ్వరరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్రాలో పేరుపొందిన వేల్పులవీధి శ్రీగౌరిపరమేశ్వరుల జాతర ఈ నెల 19వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మద్దాల కూర్మారావు, మద్దాల ఆర్వీ చలపతి నాగేశ్వరరావులు తెలిపారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వీరు తెలిపారు. వేల్పులవీధి గౌరీపరమేశ్వరులకు 165ఏళ్ల చరిత్ర ఉందన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలలో 14 భారీ స్టేజ్ ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీటిలో రాష్ట్రంలో పేరుపొందిన ఆరెస్ట్రాలు, టీవీ కళాకారులచే డ్యాన్సులు, జానపద నృత్యాలు, పాటలు, నృత్య ప్రదర్శనలు, బుర్రకథలు, పౌరాణిక నాటకాలు ఉంటాయన్నారు. ఎన్టీఆర్ జంక్షన్ వద్ద పదిలక్షలతో ప్రత్యేకంగా బొండా శ్రీను ఆధ్వర్యంలో విద్యుత్ షెట్టింగులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనకాపల్లి పేరు ప్రతిష్టలు మరింత పెరిగే విధంగా అందరి సహకారంతో జాతరను నిర్వహిస్తున్నామని కూర్మారావు, చలపతిరావులు తెలిపారు.

ఈ నెల 17న వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులు మధ్యాహ్నం 2గంటలకు ఊరేగింపును ప్రారంభిస్తారని వివరించారు. రామాలయం నుంచి ప్రధాన రహదారిలో ఊరేగింపు ఉంటుందన్నారు. వివిధ పిండి వంటలతో తయారు చేసిన తీపి పద్ధార్థాలను సారెగా గౌరమ్మకు భక్తులు సమర్పిస్తామన్నారు. 18వ తేదీన చిన్నారులంతా కలిసి ఇంటింటికి వెళ్లి బొట్టుపెట్టి జాతరకు ఆహ్వానిస్తారని చెప్పారు. 2020వ సంవత్సరంలో అనకాపల్లి పట్టణ


ఉత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

ప్రజలందరికి సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీగౌరీపరమేశ్వరుల ఆలయంలోనే ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రతీ ఏడాది వలే ఈ ఏడాది కూడా గవరపాలెం గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు, శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయ అధికారులు ఉత్సవం రోజున గౌరీపరమేశ్వరులకు పట్టు వస్త్రాలను సమర్పించనున్నారని తెలిపారు. ఈ ఉత్సవాలకు ప్రజలంతా విచ్చేసి గౌరీపరమేశ్వరుల కరుణాకటాక్షంలు పొందాలని మద్దాల కూర్మారావు, మద్దాల ఆర్వీ చలపతిరావు కోరారు. ఈ సమావేశంలో జెట్టి శ్రీనివాసరావు, కొప్పోజు చిన్న (గోల్డ్ చిన్న), వాకాడ కృషిమోహన్, బొద్దపు ప్రసాద్, గొర్లి శేఖర్, నల్లల దేముళ్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఉత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు.

వైసీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

నాతవరం, న్యూస్‌లీడర్



ఇటీవల జగన్ పర్యటన సందర్భంగా మృతి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఆర్థిక భరోసాను ఇచ్చారు. ఇటీవల వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్. జగన్మోహనరెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా విశాఖజిల్లాకు వస్తున్న సందర్భంగా గన్నవరం మెట్ట వద్ద నాతవరం మండలం గన్నవరం గ్రామానికి చెందిన చింతకాయల నూకరాజు ఫ్లెక్సీలు కడుతూ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఆ కుటుంబానికి వైసిపి నాయకులు పైల సునీల్ ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త పెట్ల ఉమాశంకర్ గణేష్ చేతుల మీదుగా నూకరాజు భార్య చిన్నవెంకటరమణమ్మకు, పిల్లలకు ఆర్థిక సహాయం కింద రూ.4లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నూకరాజు కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. పిల్లల చదువులకు సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాతవరం వైసిపి నాయకులు అంకంరెడ్డి జమిలు, పైల పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

20 గ్రామాల్లో సంపద కేంద్రాలు పూర్తి

మాకవరపాలెం, న్యూస్‌లీడర్: మండలంలోని 20 గ్రామాల్లో సంపద కేంద్రాలు పూర్తయ్యాయి. గ్రామాల పరిశుభ్రతపై దృష్టిసారించిన ప్రభుత్వం పంచాయతీల్లో కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ మండలంలో 25 పంచాయతీలు ఉండగా వాటిలో మాకవరపాలెం, లచ్చన్నపాలెం, శెట్టిపాలెం, బూరుగుపాలెం,పాపయ్యపాలం గ్రామాల్లో మాత్రం నేటికీ వీటి నిర్మాణం ప్రారంభం కాలేదు. మిగిలిన గ్రామాల్లో పూర్తికావడంతో ఆయా కేంద్రాల్లోని తొట్టెల్లో వానపాములు విడిచిపెట్టారు. ఈ కేంద్రాల్లో తయారైన సేంద్రియ ఎరువు పంట పొలాలకు బలంతో పాటు పంచాయతీల ఆర్థిక పరిపుష్టికి దోహదపడతాయి.

పాడి రైతుల పిల్లలకు ఉన్నతమైన విద్య


పాడి రైతులకు సంక్రాంతి బోనస్ అందజేస్తున్న దృశ్యం

అచ్యుతాపురం న్యూస్‌లీడర్ : స్థానిక మండల కేంద్రం హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జి ధర్మవరం గ్రామంలో పాడి రైతులకు 62. మందికి 1.85 లక్షల సంక్రాంత్రి బోనస్ హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాడి రైతులకు యువతీ, యువకులకు విద్యార్థులకు ఉన్నతమైన విద్యతో పాటు స్కాలర్‌షిప్ అందిస్తూ పాడి రైతు పేద పిల్లలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని హెరిటేజ్ డైరీ మేనేజర్ శేషు తెలిపారు జిల్లాలో అన్ని డైరీ కంటే అధిక రేట్లు ఇస్తూ రైతులకు ఎల్లప్పుడూ అండగా హెరిటేజ్ డైరీ ఉంటుందని ఎటువంటి ప్రీమియం చెల్లించకుండా పాడి రైతులు ప్రమాదంలో చనిపోతే 2 లక్షల రూపాయలు అంగవైకల్యం పొందిన వారికి 2 లక్షల రూపాయలు సహజ మరణానికి 25. వేల రూపాయలు పాడి రైతు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జి శ్రీనివాసరావు గోవిందు రాంబాబు సత్తిబాబు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల వితరణ




బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: ఏటా మాదిరిగానే సంక్రాంతి సందర్బంగా వడ్డాదిలో నారాయణ సేవా సదన్ ఆద్వర్యంలో పేదవృద్దులు, సాధువులకు దుప్పట్లు వితరణగా అందించారు.స్థానిక రామలింగేశ్వరాలయం వద్ద మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, పిహెచ్‌సీ కమిటీ చైర్మన్ మంచాల గోవిందరావులు సంయుక్తంగా వీటిని అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ప్రతి ఆదివారం పేదలకు అన్నదానం, ప్రతి ఏటా సంక్రాంతికి దుస్తులు వితరణగా అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. స్వర్గీయ పల్లేల వరహాలబాబు, బత్తుల జగ్గారావు తదితరులు ప్రారంబించిన ఈ సేవా కార్యక్రమాలు ప్రస్తుతం కొనసాగిస్తున్న వెలుగుల కొండబాబును ప్రత్యేకంగా అభినందించారు.సామాజిక కార్యకర్త ఆరిపాక కామేశ్వరరావు,తలారి శంఖర్‌లు పాల్గొన్నారు.

క్రీడలు ఆరోగ్యానికి మేలు

దత్తిరాజేరు, న్యూస్ లీడర్ క్రీడలు ఉల్లాసంతోపాటు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి అన్నారు. టి. బూర్జవలసలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించేజిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను ఆమె ప్రారంభించారు. చదువుతో పాటు క్రీడలు ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. ప్రతీ పాఠశాలలో ఉపాధ్యాయులు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

జీతాలు కోసం కార్మికుల ఆందోళన



ధర్నా చేస్తున్న కార్మికులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్మార్టసిటీలో 7, 8, 9, 10, 11 వార్డుల్లో తడి-పొడి చెత్త సేకరణ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలని గత రెండు రోజుల నుండి ఆందోళన చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కె.కుమారి మాట్లాడుతూ ఉదయం 5.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 5వార్డుల్లో షాపులు, అపార్టుమెంట్‌ల వద్ద నుండి కార్మికులు తడి-పొడి చెత్త సేకరణ చేసి డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నారని తెలిపారు. ఇందులో 50 డ్రైవర్లు, హెల్పర్లు పనిచేస్తున్నారని డ్రైవర్‌కు 6వేలు, హెల్పర్‌కు 5వేలు ఇస్తున్నారు. ఇస్తున్న అతితక్కువ జీతమైనా ప్రతీనెల 15లోపు ఇవ్వడం లేదన్నారు. కాంట్రాక్టర్ జీతాలు ఇవ్వకపోతే జివిఎంసి యాజమాన్యమే జీతాలు చెల్లించాలి. కానీ అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పనిచేసే కార్మికులంతా బడుగు, బలహీనవర్గాలకు చెందినవారు. ఈ నెల సంక్రాంతి సందర్భంగానైనా 10వతేదీ లోపు జీతాలు ఇవ్వాలని గత నెలలో చెప్పినప్పటికీ కాంట్రాక్టర్ కళ్యాణ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రోజుల తరబడి వాయిదాలు వేయడం సరైనది కాదు. జీతాలు ఇవ్వలేదని శనివారం కార్మికులు విధులు బహిష్కరిస్తే ఆదివారం ఉదయం 10గంటల కల్లా మీకు జీతాలు ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చిన మెడికల్ ఆఫీసర్ దరిదాపుల్లోకి కూడా రాలేదు. ప్రజల ప్రాణాల రక్షణకోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు తక్షణమే కార్పొరేషన్ అధికారులు జీతాలు చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సూరిబాబు, శ్రీను, గణేష్ తదితరులు నాయకత్వం వహించారు.

సైకాలజిస్టుకు అంతర్జాతీయ అవార్డు



అవార్డు అందుకుంటున్న సూర్యనారాయణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఏయూ ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్‌వివిఎస్-సూర్యనారాయణకు అరుదైన అంతర్జాతీయ అవార్డు లభించింది. ప్రఖ్యాత నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ మలేషియా సామా సైకాలజీ రంగంలో సూర్య నారాయణ చేస్తున్న విశిష్ఠ సేవలను, ప్రతిభను గుర్తించి ప్రశంసాపత్రం, మెమెంటో అందచేసింది. మలేషియాలోని కౌలాలంపూర్ గ్రాండ్ సీజన్ హొటల్లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించి వివిధ మనో వైజ్ఞానిక అంశాలలో చేసిన పరిశోధనలకు, విక్షణ, కౌన్సిలింగ్‌కు ఈ అవార్డు దక్కిందన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్రా ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసు లునాయుడు, నాగార్జున యూనివర్సిటీ ఉప కులపతి ప్రొ. రాజేంద్రప్ర సాద్, ఏయూ అకడమిక్ డీన్ ప్రొ. ఎంవిఆర్ రాజు, ఆదికవి నన్న య యూనివర్సిటీ మాజీ రిజస్ట్రార్ ప్రొ. అశోక్‌కుమార్, అంబేద్కర్ యూని వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. రవిబాబు, పరిశోధకుడు పైలా రమేష్‌రాజు, తదితరులు సూర్యనారాయణకు అభినందనలు తెలియజేసారు.

విష్ణు పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మధురవాడ లోని విష్ణు పాఠశాలలో సంబరాలుఅంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ అంశాలపై పోటీలు నిర్వసించారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని ఆనందోత్సాహల్లో తేలియాడారు. ఈసంబరాలను పురస్కరించుకుని కరస్పాండెంట్,డైరెక్టర్ యాదకుమార్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయరంగం విద్యార్థులకు అవగాహన కల్పించాలని, దేశాభివృద్ధికి వ్యవసాయరంగం ఎంతో ఉపకరిస్తోందన్నారు. ఈపోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతిగా మూడు తులాల వెండి, గ్రైండర్, సీలింగ్‌ఫ్యాన్ లు అందచేసారు. బొట్ట నాగేశ్వరరావు చేసిన మిమిక్రీ ఆహూతలను అలరించింది. ఈ కార్యక్రమంలో మధురవాడ ప్రాంత ప్రముఖులు కొండలరావు, ఫిల్మ్‌డైరెక్టర్ రమేష్ పోతిన, ఎల్‌వి రాజశేఖర్, బొట్ట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం

బొబ్బిలి, న్యూస్ లీడర్ పట్టణంలోని చర్చి సెంటర్ దగ్గరలో చంద్రపూడి రమేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు . ఈ కార్యక్రమానికి బొబ్బిలి వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు గారు ముఖ్య అతిధిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తూముల రామ్ సుధీర్,పట్టణ నాయుకులు తెర్లి సత్యారావు ,కన్నూరు శ్రీను ,గండి వెంకట స్వామి మాష్టారు ,తెలు తిరుపతి,బంటు క అష్ణమూర్తి, మండల నాయుకులు అల్లు త్రినాథ ,కోట గోవింద్,గంట సింహాచలం ,ఇతర మండలాల నాయుకులు తెంటు సత్యంనాయుడు , పెద్దింటి రామారావు, తాత్రాసు రామకఅష్ణ ,కర్రీ భాస్కర్ రావు పాల్గొన్నారు.

37వ వార్డులో సంక్రాంతి సంబరాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ 37వ వార్డు పరిధిలో గల రంజిఏస్టేట్ గ్రామం బూత్ నెంబర్ 209లో తెలుగు మహిళా యాదిగిరి విజయ అధ్వర్యంలో 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు అధ్యక్షతన సంక్రాంతి సంబరా లు ఘనంగా నిర్వహించారు. అనంతరం రంజిఏస్టేట్ గ్రామ మహిళలు అద్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలో గెలిచినా వారికి బహుమతి ప్రధానం చేసా రు . ఈ కార్యక్రమంలో వృద్దులు, వికలాంగులు ,వితం తువులు ,ఒంట రి మహిళలు , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల పంపిణీ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సినీనటుడు ఆలీ, గంట్ల శ్రీనుబాబు, ఉషాకిరణ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని జనసేన పార్టీ ఉత్తర నియోజకవర్గ పరిదిలోని తాటిచెట్లపాలెం 80ఫీట్ రోడ్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈపోటీలకు ముఖ్య అతిధులుగా ప్రముఖ హాస్యనటుడు ఆలీ, విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు విచ్చేసారు. ఈ సందర్భంగా ఆలీ మాట్లాడుతూ విశాఖ అంటే తనకెంతోఇష్టమని, విశాఖతో విడదీయలేని అనుబంధముందని చెప్పారు. విశాఖ వాసులందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, జనసేన ఉత్తరాంధ్రా కన్వీనర్ గేదెల శ్రీనుబాబు, హాజరై పండుగ విశిష్ఠతను వివరించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, మాజీ ఎమ్మెల్సీ రేవు రత్నకుమారి, సాహితీవేత్త శేషుమాంబ వ్యవహరించారు. అనంతరం ముగ్గులపోటల్లో ప్రధమ బహుమతి ఆర్ ప్రవీణకుకేజీ వెండి, ద్వితీయ బహుమతి విజేతకు గోల్డ్‌చైన్, తృతీయ బహుమతిగా 32 ఇన్‌చెస్ ఎల్ఈడీటీవీ,కన్సొలేషన్ బహుమతులు ఆలీ చేతులమీదుగా అందచేసారు. ఈకార్యక్రమంలో హాస్యనటుడు అంబటి శ్రీనివాస్, జనసేన నాయకులు రమణారెడ్డి, వేగి దివాకర్, రఘు, మైలపల్లి శ్రీనివాస్, బి.ఎన్. మూర్తి, రంగారావు, త్రివేణి, దుర్గాలతోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆలీ

వైసీపీ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విశాఖపట్నం తూర్పునియోజకవర్గ పరిధిలోని 7 8 వార్డుల్లో వైసీపీ తూర్పు నియోజక వర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈపోటీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొ ని వివిధ రకాల రంగవల్లులు తీర్చిదిద్దారు. ఈ పోటీల్లో ప్రధమ విజేతకు 6వేలు, ద్వితీయ విజేతకు 4వేలు, తృతీయ విజేతకు 3వేలుచొప్పున అంద చేశారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు నాయకులు విజయచంద్ర, మల్లాజి, పోలిరెడ్డి, రమాదేవి, వెంకటేష్, రాజు, 8వవార్డు నాయకులు రమణమూర్తి, సుబ్రహ్మణ్యం, వామనరావు, జోషిత, రాజు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్

19 నుండి జనగాంలో రాజశేఖర్ సంకీర్తనా జ్ఞానయజ్ఞం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ శ్రీ కుసుమ హరనాథ ప్రచార సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో వరంగల్ దరి జనగాం పట్టణం, బాణాపురంలో గల శ్రీ హనుమాన్ క్షేత్రంలో ఈ నెల 19 నుండి 3 రోజుల పాటు సంకీర్తనా జ్ఞానయజ్ఞం పేరున 74వ ఆనంద మేళోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఆనంద మేళోత్సవాలకు మన విశాఖ నగరానికి చెందిన దువ్వాడ రాజీవ్‌నగర్ శ్రీ కుసుమ హరనాథ ఆశ్రమ కమిటీ సభ్యులైన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్‌ను ఎంపిక చేయడం జరిగింది. ఈ నెల 19వ తేదీ ఉదయం 10 గం॥లకు ఎం.వి.రాజశేఖర్ 74వ ఆనంద మేళోత్సవాలలో పాల్గొని 'శ్రీ కుసుమ హరనాథుల ప్రేమతత్వం'పై ప్రవచనం చేస్తారు. శ్రీ కుసుమ హరనాథ ఆశ్రమ కమిటీ సభ్యులైన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్‌ను ఎంపిక చేసినందుకు గాను హైదరాబాద్ శ్రీ కుసుమహరనాథ ప్రచార సంస్థ కమిటీ సభ్యులకు ధన్యవాద ములు తెలియజేస్తూ ఎం.వి.రాజశేఖర్‌కు అభినందనలు తెలిపారు

అందిన సమ్మె వేతనం

లక్కవరపుకోట(న్యూస్ లీడర్)-వెలుగు అధికారులు,త సిబ్బంది చేసిన సమ్మె కాలానికి రాష్ట్ర ప్రభుత్వం వేతనం అందించిందని జిల్లా జెఏసి కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. డిసెంబర్ ఐదు నుంచి 30వరకు సమస్యలు పరిష్కరించమని సమ్మెబాట పట్టామని, తమ సమస్యలకు సంబంధించి పరిష్కారానికి హామీ ఇచ్చారన్నారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ

శృంగవరపుకోట, న్యూస్‌లీడర్ సంక్రాంతి పండగను పురస్కరించుకుని పట్టణానికి చెందన స్నేహ స్వచ్ఛంద సంస్థ కార్మికులకు దుస్తులు, మిఠాయిలు పంచిపెట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సామాజికాసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు, కళాశాల సిబ్బందికి దుస్తులు, మిఠాయిలు అందజేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎఎస్. వెంకటరావు సంస్థ కార్యదర్శి మంధా సుబ్బారావు, గణేష్ పాల్గొన్నారు.

బెల్లం క్రషర్లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

కాంద్రేగుల వెంకటరమణ డిమాండ్



వినతిపత్రం అందజేస్తున్న కాంద్రేగుల వెంకటరమణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ బెల్లం తయారీ క్రషర్లుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యుడు కాంద్రేగుల వెంకటరమణ డమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతిలో జరిగిన మండలి సమావేశంలో చేసిన ప్రతిపాదనకు సమావేశం ఆమోదించిందన్నారు. వ్యవసాయ రంగానికి 9 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తామని 2014 ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిన అధికార తెలుగుదేశం పార్టీ తన 4 ఏళ్ల పాలనలో ఆ పని చేయకపోగా తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంలో దాన్ని పునరుద్ఘాటించడం ఆక్షేపనీయమన్నారు. కనుక 2019 ఏప్రిల్ నుండి కనీసం ఆ తొమ్మిది గంటలపాటైనా ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని వెంకటరమణ కోరారు. తెలంగాణా ప్రభుత్వం ఎల్‌టీ కేటగిరీ 5 ఎ, 5 బిలోని ఆంక్షలను తొలగించి వ్యవసాయ విద్యుత్ సర్వీసులన్నింటికీ ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేస్తుందన్నారు. రాష్ట్రంలో కూడా వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని, అర్హతగల రైతులందరికీ వ్యవసాయ పంప్‌సెట్ కొత్త కనెక్షన్ల మంజూరు త్వరితగతిన మంజూరు చేసేలా కమిషన్ ఆదేశించాలన్నారు. ప్రజల జీవన శైలి, అవసరాలు మారుతున్న నేపథ్యంలో నాలుగేళ్ల క్రితం నిర్ణయించిన ఏబీసీ వర్గీకరణను డిస్కామ్‌లు సవరించాలన్నారు. థర్మల్ కేంద్రాలన్నీ కొత్త ప్రమాణాల ప్రకారం కాలుష్య నియంత్రణ పరికరాలను తక్షణం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సరిగ్గా కనిపించని విద్యుత్ వినియోగదారులకు ఇస్తున్న బిల్లులు సైజు, ప్రింటింగ్ మెరుగుపరచాలన్నారు. ప్రీ పెయిడ్, పోస్టు పెయిడ్ విద్యుత్ మీటర్ల విధానాన్ని అమలు చేయాలన్నారు. సాధారణ వినియోగదారులే కాదు ... నిర్దేశిత లోడు కన్నా అధికంగా విద్యుత్ వినియోగిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. క్షేత స్థాయిలో ఇపీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్ సిటిజన్ ఛార్టర్‌ను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఏపీ ఈఆర్‌సీ రెగ్యులేషన్ 9/2013 షెడ్యూల్-2 ధ్రువీకరణ పత్రం ప్రకారం విద్యుత్ పనులు చేయడానికి నిర్దేశించిన కాలపరిమితి, జాప్యానికి చెల్లించు నష్టపరిహారం గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని కాంద్రేగుల వెంకటరమణ కోరారు. ఈ మేరకు 23 అంశాలతో కూడిన వినతిపత్రాలను ఏపీ ఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ జి.భవానిప్రసాద్, డిస్కామ్‌లు ఛైర్మన్‌లు హెచ్.వై.దొర, ఎం.ఎం.నాయక్‌లకు అందజేశారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

కొత్తవలస, న్యూస్‌లీడర్ : విశాఖపట్నం జిల్లా దేవరాపల్లి మండలం ఎ.కొత్తపల్లి గ్రామానికి చెందిన కొల్లూరు సూర్యారావు(40) కొత్తవలస మండలంలోని తుమ్మికాపల్లి ఆర్‌వోబీకి సమీపంలో ఆదివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మ ృతి చెందారు. కారులో మ ృతి చెంది ఉన్నట్లు కొత్తవలస సీఐ రెడ్డి శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు. కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేశామన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం స్వగ్రామం నుంచి కారులో శ ృంగవరపుకోటకు వెళ్తుండగా.. ఈ సంఘటన జరిగి ఉండవచ్చన్నారు. గుండెపోటుతో మరణించాడని భావిస్తున్నట్లు తెలిపారు. సంఘటనా స్థలంలో కారు రహదారికి పక్కకు తీసి ఉందని, డ్రైవింగ్ సీటులో మ ృతిచెంది ఉన్నాడని వివరించారు. అనుమానాస్పద మ ృతిగా కేసు నమోదు చేసి మ ృతదేహాన్ని శవపరీక్షకు శ ృంగవరపుకోట సామాజిక ఆసుపత్రికి తరలించామని వెల్లడించారు.

సామాజిక సేవలో మాతృశ్రీ

మధురవాడ న్యూస్ లీడర్: పేదలకు చేయూత కల్పించాలన్న సంకల్పంతో ప్రతి సంవత్సరం మాత ృశ్రీ చారిట్రబుల్ ట్రస్టు సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం జివిఎంసి 4వార్డు పరిధి బక్కన పాలెం గ్రామంలోని మాతృశ్రీ చార్టిబుల్ ట్రస్టు చైర్మన్ పోతిన రామారావు తల్లిదండ్రులు పోతన అప్పారావు పోతున్న సన్నమ్మ చేతులు మీదుగా బక్కన పాలెం గ్రామంలో ఉన్న నిరుపేదలకు దుప్పట్లు ,పంచెలు, పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో మాతృశ్రీ చారిట్రబుల్ ట్రస్టు అధ్యక్షులు పోతిన శివకుమార్ , అజయ్ దవలపర్స్ అధినేత వాండ్రాసి రవికుమార్ ,రాయన శ్రీనివాసరావు , ఎస్ .ఎస్ డి నుండి అదే దవల పర్స్ అధినేత బొగవిల్లి రామచంద్రరావు ,పోతిన తమ్మినాయుడు, పోతిన రాము, పోతిన కాంతారావు పాల్గొన్నారు

సబ్సిడీపై యంత్రాలును వినియోగించుకోవాలి

జియ్యమ్మవలస, న్యూస్‌లీడర్ మండలంలోని రైతులందరు ప్రభుత్వం సబ్సిడీపై వచ్చిన యంత్ర పరికరాలు ను వినియోగించుకోవాలి అని మండల వెవసాయాధికారి అవినాష్ అన్నారు. మండలంలో ఆర్నాడా గ్రామానికి చెందిన ఎన్. గవరయ్య, దంగబద్ర గ్రామానికి చెందిన కె.నరిసింహులు కు పవర్ టిల్లర్ ను సబీసీడిపై ఏ. ఓ.అంద జేశారు. ఈ పవర్ టిల్లర్ 1.75 వేలు ది బి.సి వారికి 50% ఎస్టీ వారికి 75% సబీసీడిపై ప్రభుత్వం అందిస్తుంది అని అవినాస్ తెలిపారు.



పేదలకు దుస్తులు పంపిణీ అందజేస్తున్న పోతిన శివకుమార్

ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలి

జేఆర్ పురం సీఐ రామకృష్ణ



వృద్ధులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న చేస్తున్న సిఐ, ఎస్ఐలు

రణస్థలం,న్యూస్‌లీడర్: ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని జెఆర్ పురం సీఐ వై రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో ఎస్సీ బాలుర వసతిగృహంలో సంక్రాంతి పండగ పురష్కరించుకొని మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 380 మంది వృద్దులకు,పేద కుటుంబాలకు నూతన వస్త్రాలు,నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేమున్నాం స్వచ్ఛంద సేవా సంస్థ ప్రజలకు చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ట్రస్థ అధ్యక్షులు,సభ్యులకు ఆయన అభినందించారు. జెఆర్ పురం ఎస్ఐ బి అశోక్ బాబు , ఆర్యవైశ్యల సంఘం జిల్లా అధ్యక్షులు దమ్మాన భాస్కరరావు ఆర్యవైశ్యల సంఘం జిల్లా ప్రదానకార్యదర్శి పచ్చిగుళ్ల సాయిరామ్, సేవా పౌండేషన్ అధ్యక్షులు ఇ తిరుపతిరాజు సిహెచ్‌సి ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మెన్ వెలిచేటి సురేష్ పాల్గొని సీఐ రామకృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేమున్నాం సేవా సంఘం సభ్యులు పచ్చిగుళ్ల కొండలరావు,దుర్గాశి రామారావు, త్రినాధరావు,శ్రీనివాసరెడ్డి,సిసి రెడ్డి, శ్రీని వాసరావు,తదితరులు పాల్గొన్నారు.

నీరు జనరల్..పేరు మినరల్

జోరుగా కలుషిత నీటి వ్యాపారం



ఆటోలో సరఫరా అవుతున్న వాటర్ క్యానులు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : నీరు ప్రాణావసరమే కాకుండా ఆరోగ్యానికి కూడా అత్యంత ప్రధానం. తాగునీరు ఏ మాత్రం కలుషితమైనా అనారోగ్యం పాలవక తప్పదు. అటు వంటి నీటి శుద్ధిపై నిర్లక్ష్యం అలముకుంది. మినరల్ వాటర్ ప్లాంట్ల యజమానులు కనీస నాణ్యతా ప్రమాణాలు కూడా పాటించడంలేదు. సాధారణ నీటినే ప్యాకెట్‌లు, క్యాన్‌లు, బాటిళ్లలో నింపి మినరల్ వాటర్‌గా కోటబొమ్మాళి మండలంలో విక్రయిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.

లాభార్జనే ధ్యేయం : మండల కేంద్రంలో పదుల సంఖ్యలో వాటర్ ప్లాంట్‌లు పట్టుకొస్తున్నాయి. వీటిలో కొన్నింటికి మాత్రమే అనుమతులున్నాయి. లాభార్జనే ధ్యేయంగా వ్యాపారం సాగుతోంది. అయినా సంబందిత అధికారులు పట్టించుకున్న పాపాన పోవడంలేదు. అధికారపార్టీ నేతల అండదండలతో నిబంధనలు బేఖాతరు చేస్తూ ప్లాంట్‌లు ఏర్పాలు చేసుకుంటున్నారు.

అనారోగ్యాన్ని కొన్నట్టే : ఇటీవల ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెరిగిన నేపథ్యంలో కోటబొమ్మాళి మండలంలో వివిధ గ్రామాల్లో సరఫరా చేస్తున్న నీటి పరిశుభ్రతపై అనుమా నాలు వ్యక్తమవడం, డాక్టర్ల కూడా నీటి వల్ల రోగాల భారీన పడుతున్నారని చెప్పడంతో మినరల్ నీటిని తాగేందుకు ప్రజలు మక్కువ చూపుతున్నారు. ఒక్కో కుటుంబం 20 లీటర్లు వాటర్ క్యాన్‌కు రూ. 15నుంచి 20వరకు ఖర్చు చేస్తున్నారు. ఈ లెక్కన రోజుకు సగటున 2 చొప్పున్న నెలకు రూ.900 నుం చి వెయ్యి రూపాయిలు వరకు ఖర్చు పెడుతున్నారు. అయితే వాటర్‌లో నాణ్య త కొరవడంతో డబ్బిల్చి అనారోగ్యాలు కొనితెచ్చుకున్నట్టవుతుందని పలువురు వాపోతున్నారు.

నిబంధనలివీ: ఆహార పదార్థాల తనిఖీ అధికారుల నుంచి అనుమతులు వచ్చిన తరువాతే మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పటు చేయాలి, మెషినరీని సమకూర్చుకున్న తరువాత శాశ్వత భవనం నిర్మించు కోవాలి, ఉత్పత్తులపై బ్యూరో అఫ్ ఇండియాన్ స్టాండర్డ్స్ అనుమతులతో ఐఎస్ఐ మార్కు తప్పని సరిగా ఉండాలి.

తనిఖీలు లేవు : మండలంలో ఎక్కడ చూసిన వాటర్ ప్లాంట్లు దర్శనమిస్తు న్నాయి. వీటిలో ఎన్నిటికీ అనుమతులు ఉన్నాయనేది అనుమానమే. చాలా ప్లాంట్లు చారిటబుల్ ట్రస్ట్‌ల పేరుతో వ్యాపారం చేస్తున్నారు. వీటిలో చాలా వరకు అధికార ప్రజాప్రతినిధుల అండదండలోనే కొనసాగుతున్నాయి. వారి చ్చే నెలవారీ మామూళ్ల కారణంగా వాటిని తనిఖీ చేయడంలేదు.

- ఎస్.హేమసుందరాజు, కోటబొమ్మాళి.

నీరు కంపుకొడుతుంది: వాటర్ ప్యాకెట్లలో నీరు చాలా సందర్భాల్లో వాసన వస్తుంది. దీనిపై వ్యాపారులను ప్రశ్నించగా తాము తయారు చేయడం లేదు. ప్లాంట్ వాళ్ళు సరఫరా చేసిన ప్యాకెట్లనే అమ్ముతున్నామంటున్నారు. అసలు అవి మినరల్ వాటరా లేక వడగట్టిన నీరా అర్థం కావడంలేదు. కొన్ని ప్యాకెట్లలో నలకలు వస్తున్నాయి. అధికారులు తనిఖీలు చేసి ప్రజారోగ్యాన్ని కాపాడాలి.

- టి. శంకర్, కొత్తపేట

కుళాయిలు నిర్మించారు
ట్యాప్‌లు అమర్చడం మరిచారు



వృదాగా పోతున్న మంచినీరు

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్ : స్థానిక మేజరు పంచాయతీ పరిధిలో కొత్తమ్మ తల్లి ఆలయం వద్ద నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు రోడ్డు ప క్క మంచినీటి కుళాయిలు నిర్మించి నప్పటికీ నీటి సరఫరాకు అవసరమైన ట్యాప్‌లు మరిచారని దీంతో నీరు పట్టుకొనేందుకు విలులేక వృధాగా పోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సుమారు 500 కుటుంబాలకు ఈ ఏరియాలో నీటి కోసం ఇక్కట్లు పడుతున్నారు. ప్రస్తుతం శీతాకాలం కావటం వల్ల అంతగా దాహం కేకలు వినిపించటం లేదు. మరో రెండు నెలల్లో వేసవి రానున్నందువల్ల తీవ్ర నీటి కొరత ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక కోటబొమ్మాళి గ్రామం విషయానికి వస్తే రోజువిడిచి రోజు ఉదయం పూట ఒక గంట మాత్రమే కుళాయిలు ద్వారా నీరు సరఫరా చేయటం వల్ల ప్రజలకు చాలిచాలని పరిస్థితి నెలకొంది. 1,2,3 వార్డుల విషయానికి వస్తే వారికి ఎలాంటి మంచినీటి సౌకర్యం లేకపోగా సుమారు అర కిలోమీటరు దూరంలో ఉన్న రైతు బజారు ఎదురుగా మెయిన్‌రోడ్డు పక్క ఉన్న కుళాయిల నుంచి నీళ్ళు తీసుకొని వస్తున్నామని మహిళలు వాపోతున్నారు. అలాగే పీఎన్ కాలనీ సమీపంలో ఇండియన్ బ్యాంకు ఎదురుగా ఉన్న కుళాయిలకు సంబందించి పైపు లైను పాడై సుమారు ఆరు నెలలు నుంచి వృదాగా పోతున్నప్పటికీ ఆర్‌డబ్ల్యూఎస్‌గానీ గ్రామ పంచాయతీ అధికారులు గానీ పుట్టించుకోవటం లేదు. ఇప్పటికైన ప్రభుత్వం మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



శ్రీవారి సేవలో మంత్రి నారా లోకేష్ దంపతులు

తిరుమల : ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో ఆలయానికి చేరుకున్న లోకేష్కు తితిదే అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో లోకేష్ దంపతులకు పండితులు వేదాశీర్వచనం పలికి శేషవస్త్రంతో సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఇంద్రకీలాద్రిపై సంక్రాంతి సంబరాలు



విజయవాడ: ఇంద్రకీలాద్రిపై ఈనెల 14 నుంచి మూడు రోజుల పాటు సంక్రాంతి సంబరాలు గ్రామీణ సంప్రదాయాల ప్రకారం నిర్వహిస్తున్నట్లు దుర్గగుడి ఈవో కోటేశ్వరమ్మ అన్నారు. దుర్గగుడి రాజగోపుర ప్రాంగణం లో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువును వైదిక కమిటీ సభ్యులతో కలిసి ఆమె పరిశీలించారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తులతో క్యూలైన్లు కిట కిటలాడాయి. ఘాట్ రోడ్డు మార్గం అంతా భక్తుల వాహనాలతో నిండిపో వడంతో కనకదుర్గానగర్లో వాహనాలు నిలిపి మెట్ల మార్గంలో రావాలని మైకులో ప్రచారం చేశారు. గ్రామీణ సంప్రదాయాన్ని గుర్తు చేసే విధంగా గొబ్బిళ్ల పూజ నిర్వహించారు. ఈవో మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 16 వరకు వృద్ధాశ్ర మాల్లో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు ఉచితంగా అమ్మవారి దర్శనం, అన్నప్రసాదం అందజేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. వివరాలకు దేవస్థానం టోల్‌ఫ్రీ నెంబరు (1800-425-9099)లో సంప్రదించి ముందుగా వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర భక్తులకు ఇబ్బందులు లేకుండా మూడు రోజులు పరిమిత సమయంలో మాత్రమే వృద్ధులకు దర్శన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైదిక కమిటీ సభ్యులు శివప్రసాద శర్మ, శ్రీనివాస శాస్త్రి పాల్గొన్నారు.

బిజెపితో ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

కర్ణాటక సంకీర్ణంలో ముదురుతున్న కుమ్ములాటలు

బెంగళూరు: కర్ణాటకలో సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి శతవిధాలా ప్రయత్నాలుచేస్తోందని, ఇప్పటికీ ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపి నాయకులతో కలిసి ముంబయి హొటల్‌లో మకాం వేసి ఉన్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత జలవనరుల మంత్రి డికెశివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామిని హెచ్చరించడంతో ఇపుడు కర్ణాటక రాజకీయాలు దేశ వ్యాప్తంగా ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. తక్కువస్థానాలే గెలుచుకున్నా కాంగ్రెస్ పార్టీ సౌజన్యంతో కర్ణాటకలోని జెడిఎస్, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం కొనసాగుతోంది. మెజార్టీ మార్కుతగ్గిన బిజెపి మరుసటిరోజునుంచే సంకీర్ణ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు తనవంతు ప్రయత్నాలు ముమ్మరంచేస్తోంది. కాంగ్రెస్‌మంత్రి శివకుమార్ సహజంగానే పార్టీలో ట్రబుల్‌షూటర్‌గా వ్యవహరిస్తారు. అనేక సమస్యలనుంచి పార్టీని గట్టెక్కించిన వ్యక్తిగా ఆయను మంచి పేరుంది. ఈనేపథ్యంలోనే ఆయన చేసిన హెచ్చరికలతో కర్ణాటక రాజకీయాల్లో మళ్లీ కదలికలు వచ్చాయి. కొందరు బిజెపినేతలతో కలిసి ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముంబైలోని ఒక హొటల్‌లో అంటకాగుతున్నారని ఆయన ఆరోపించారు. ఇపుడు ఎమ్మెల్యేల కొనుగోళ్ల వ్యవహారం కొనసాగుతోందని, మా ఎమ్మెల్యే ల్లోనేముగ్గురు ఇపుడు బిజెపితో చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నారని ఆయన హెచ్చరించారు. కుమారస్వామి బిజెపిని తేలిగ్గా తీసుకుంటున్నారని, ఈ వైఖరి ఎంతో ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.



ఆపరేషన్ లోటస్ కింద బిజెపి అనేక మంది ఇతర అధికార పార్టీ ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోంది. 2008లో కర్ణాటకలో బిఎస్ యూడ్యూరప్ప ప్రభుత్వం స్థిరత్వం కోసం ఇదే వైఖరిని అనుసరించిందని శివకుమార్ చెపుతారు. మా ముఖ్యమంత్రి బిజెపి అంటే ఎందుకో మెతకవైఖరితో ఉన్నారని, ఆయన తనకు తెలిసిన వాస్తవాలను చెప్పడంలేదని వెల్లడించారు. అందరు ఎమ్మెల్యేలు ఇదే విషయాన్ని ముఖ్యమంత్రికి నివేదించారని, ప్రస్తుతం జరుగుతున్న కుట్రలనుసైతం వివరిస్తున్నారని, అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్యకుసైతం వివరించారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి మాత్రం వేచిచూసే ధోరణి అవలంభిస్తున్నారని, ఇది ఎంతో ప్రమాదకరమని అన్నారు.

తానేకనుక ఆయన స్థానంలో ఉంటే 24 గంటల్లోనే బహిరంగపరిచేవాడినని శివకుమార్ వెల్లడిం చారు. మాజీ సీఎం సిద్ధరామయ్య, కెపిసిసి దృక్షుడు దినేష్ గూండూరావులు ఈ సమీ కరణలపై పూర్తి సమాచారంతో ఉన్నారని ఆయన అన్నారు. అయితే బిజెపి ఈ కుట్రలతో నెగ్గుకురాలేదని శివకుమార్ స్పష్టం చేసారు. మకరసంక్రాంతి తర్వాత క్రాంతి వస్తుందని అంటే విప్లవం వస్తుందని చెపు తున్నారని, మేంకూడా చూస్తామని, ఇప్పటికే పార్టీఫిరాయింపులనిరోధక చట్టం అమలు లో ఉందని, ఇదేమంత సులువు కాదని శివకుమార్ పేర్కొన్నారు. అయితే మీరేంచేస్తున్నారో మొత్తం సమాచారం మాకు వస్తోందని ఆయన హెచ్చరించారు. అలాగే ఆదాయపు పన్నుశాఖ అవినీతినిరోధకశాఖ అధికారులు దినేష్‌గూండూరావుపై వచ్చిన ఫిర్యాదులపై ఎందుకు చర్యలకు రాలేదో తన కు ఆశ్చర్యం కలిగిస్తున్నదని, ఈ రెండు సంస్థలు ఇప్పటివరకూ చేసిన ప్రగతి ఏమిటో తమకుతెలియదనిఆయన అన్నారు. ఒక రాజకీయ పార్టీ ఇచ్చిన ఫిర్యాదుపై దాడులకు రావడం ఎంతమాత్రం తగదని ఆయన ప్రకటించారు. అనేక మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపితోసంప్రదింపులు జరుపుతున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి.

వీరంతా పార్టీని వీడి బిజెపిలోచేరేందుకు సిద్ధం అవుతున్నారన్న వార్తలు పెరిగిపోయాయి. కాషాయం పార్టీమాత్రం ఈ ఆరోపణలను ఖండించింది. సంకీర్ణ భాగస్వాములు వారి వారి బలహీనతలను బయటపెట్టుకుంటు న్నారని, అంతర్గత కుమ్ములాటలతో తమ పార్టీపై అనవసర ఆరోపణలుచేస్తున్నారని ఖండించింది.


ఎన్నికల రోజు మద్యంతోపాటు ధూమపానంపైనా నిషేధం

తాజాగా ఉత్తర్వు జారీచేసిన ఈసీ
పోలింగ్ బూత్ సమీపంలో సిగరెట్ల అమ్మకాలకు బ్రేక్
భారత ఎన్నికల చరిత్రలోనే తొలిసారి

న్యూఢిల్లీ: ఎన్నికలు జరుగుతున్నాయంటే మద్యంపై నిషేధం తెలిసిన విషయమే. పోలింగ్కు ముందు సాయంత్రం ఐదు గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు దీన్ని ఇప్పటి వరకు అమలు చేస్తున్నారు. అలాగే ఓట్ల లెక్కింపు రోజు మద్యం షాపుపై నిషేధం ఉంటుంది. తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం భారత ఎన్నిక చరిత్ర లోనే తొలిసారి సరికొత్త నిర్ణయం తీసుకుంది. అది ధూమపానంపై నిషేధం. ఎన్నికల రోజు మద్యంతోపాటు, సిగరెట్లు అమ్మే షాపులు కూడా మూసేయాల్సిందేనంటూ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను డిసెంబరు చివరి వారంలో అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాలకు జారీ చేసింది. పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించాలని ఢిల్లీ ఆరోగ్య శాఖ చేసిన ప్రతిపాదనకు కేంద్ర ఎన్నికల సంఘం పచ్చజెండా ఊపింది. జిల్లా ఎన్నికల అధికారి, మేజిస్ట్రేట్గా వ్యవహరించే కలెక్టర్లకు ఈ ఉత్తర్వులు అందాయి. పోలింగ్ బూత్ వద్ద మద్యం, సిగరెట్లపై నిషేధం అమల్లో ఉన్నట్లు తెలియజేసే బ్యానర్లు వేలాడదీయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేసే టుబాకో కంట్రోల్ సెల్స్ బ్యానర్ల ఏర్పాటును పర్యవేక్షిస్తాయి. సిగరెట్లతపాటు పొగాకు ఉత్పత్తులైన బీడీ, గుట్కా, నమిలే పొగాకు తదితరాలపై కూడా నిషేధం ఉంటుంది. ప్రతి బూత్ ప్రిసైడింగ్ అధికారులు తమ పరిధిలోని మద్యం, సిగరెట్ అమ్మకాలు దుకాణాలు మూసివేసిందీ లేనిదీ చెక్ చేసుకోవాలి. 2019లో జరిగే ఎన్నికల నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుంది. పొగాకు ఉత్పత్తుల వల్ల జరిగే నష్టంపై ప్రజల్లో కొంతైనా అవగాహన కలిగి కొందరైనా దూరమైన బాధితులకు మేలు జరుగుతుందన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం అమల్లోకి తేవాలని భావించినట్లు ఎన్నికల సంఘం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

'దర్యాప్తు సంస్థలకు అధికారాలు' అంశాన్ని పరిశీలిస్తాం: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: కంప్యూటర్ వ్యవస్థలోని డేటాను పరిశీలించేందుకు వీలుగా కేంద్ర దర్యాప్తు సంస్థలకు మరిన్ని అధికారాలు కల్పిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని పరిశీలిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం



చేసింది. కంప్యూటర్లపై నిఘా పెట్టడానికి వీలుగా పది కేంద్ర సంస్థలకు అనుమతిస్తూ కేంద్ర హోం శాఖ గతేడాది డిసెంబరు 20న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఈ విష యంపై కేంద్రానికి నోటీసులు జారీచేసింది. దీనిపై ఆరు వారాల్లోగా తమ స్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది.

కొండగట్టు, ధర్మపురిలో వైభవంగా గోదా కల్యాణం



కరీంనగర్ : ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి, ధర్మపురి లక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో సోమవారం గోదారంగనాథుల కల్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. కొండగట్టులో ఇవాళ తెల్లవారుజామున నాలుగు గంటలకే స్వామి వారికి ఆరాధన, జలాభిషేకం, పుష్పాభిషేకం, పంచామృతాభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తులను ముస్తాబు చేసి మేళతాళాలతో కల్యాణ వేదికపైకి తీసుకువచ్చి వైభవంగా కల్యాణం జరిపారు. స్వామి వారి వస్త్రాలను ఆలయ ఈవో అమరేందర్ దంపతులు అందజేశారు. నెల రోజులుగా ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా గోదాదేవికి అలంకరణ చేయడంతో పాటు పాశురాలు, పూజాది కార్యక్రమాలు నిర్వహించి గోదారంగనాథుల వారి కల్యాణం నిర్వహించడంతో ధనుర్మాస ఉత్సవాలు ముగిశాయి.

యువతి అపహరణకు యత్నం

బాపట్ల : గుంటూరు జిల్లా బాపట్లలోని కోళ్లమూడివారి వీధిలో యువతి అపహరణకు దుండగులు యత్నించారు. తెల్లవారుజామున ఇంటి ముంగిట సంక్రాంతి ముగ్గులు వేస్తున్న సమయంలో యువతిని ఇద్దరు యువకులు అపహరించేందుకు ప్రయత్నించారు. అయితే యువతి సోదరి కేకలు వేయడంతో స్థానికులు అప్రమత్తమయ్యారు. పారిపోతున్న దుండగులను వెంబడించారు.

యువకుల్లో ఒకరిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. పండగ సమయంలో ఇలాంటి ఘటన జరగడం ఆ కుటంబసభ్యులకు ఎంతో ఆవేదన మిగిల్చింది. యువతిని అపహరించే దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. పారిపోయిన మరొకరి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

అర్ధకుంభమేళాకు భారీగా ఏర్పాట్లు

లక్నో, : రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్‌లో రేపటి నుంచి జరిగే అర్ధకుంభమేళా మహాక్రతువుకు యూపీ సర్కార్ భారీ ఏర్పాట్లు చేసింది. సంక్రాంతి పర్వదినం నుంచి మహాశివరాత్రి (మార్చి4) వరకూ అర్ధకుంభమేళా కొనసాగనుంది. ప్రత్యేక రోజుల్లో రాజయోగ స్నానాలు జరుగనున్నాయి. జనవరి 15న (ఉదయం 5.15 నుంచి సాయంత్రం 4.20 గంటల వరకూ) మొదటి రాజయోగ స్నానానికి (షాహీ స్నానం) యూపీ ప్రభుత్వం ప్రత్యేక ఘాట్‌లు సిద్ధం చేసింది. అర్ధకుంభమేళాకు నాగ సాధవులు భారీగా తరలి రానున్నారు. అర్ధకుంభమేళా నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేశారు.

పండుగ పూట.. ప్రాణం తీసిన పతంగి..!

మెట్టుగూడ : సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేస్తుండగా... ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ బాలగంగిరెడ్డి కథనం ప్రకా రం... వారాసిగూడ అంబర్‌నగర్‌కు చెందిన సయ్యద్ ముక్తార్ పెద్ద కుమారుడు ఇమ్రాన్ అలియాస్ ఖలీద్ (27) తండ్రి స్క్రాప్ వ్యాపారంలో పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో ఖలీద్ తన ఇంటి రెండో అంతస్తులో స్నేహితులతో కలసి పతంగులు ఎగురవేస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కింద పడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో గాంధీ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఖలీద్ మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యూపీలో భాజపా ఒక్క సీటు కూడా గెలవలేదు: తేజస్వీ యాదవ్

ఉత్తర్రప్రదేశ్ లోక్సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదని రాష్ట్రీయ జనతా దళ్ నేత తేజస్వీ యాదవ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాజపా ఓటమే లక్ష్యంగా తమ వైరాన్ని సైతం పక్కనబెట్టి సమాజ్వాదీ పార్టీ (ఎస్పీ), బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)లు చేతులు కలిపిన విషయం తెలిసిందే. ఈ కూటమిపై అభినందనలు తెలిపేందుకు తేజస్వీ యాదవ్ ఆదివారం రాత్రి బీఎస్పీ అధినేత్రి మాయావతిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భాజపాపై విమర్శలు చేశారు.

తిరుమల శ్రీవారి సేవల పేరుతో ఘరానా మోసం

హైదరాబాద్: తిరుమల శ్రీవారి సేవల పేరుతో ఓ వ్యక్తి ఘరానా మోసానికి పాల్పడ్డాడు. శ్రీవారి వస్త్రాలు, అభిషేకం టిక్కెట్ల పేరుతో నిందితుడు రూ.20 లక్షల మేర వసూలు చేశాడు. ఎస్ఆర్‌నగర్ పీఎస్‌లో రాజ్‌కుమార్ రెడ్డిపై శివబాగ్‌కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. నిందితుడు రాజ్‌కుమార్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. గతంలో విజయవాడలో టీటీడీ సేవ పేరుతో మోసగించినట్లు పోలీసులు గుర్తించారు.

అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ప్రారంభం

సికింద్రాబాద్: సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు జరగనున్న అంతర్జాతీయ పతంగులు, మిఠాయిల పండుగ ప్రారంభమైంది. ఈ వేడుకను ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరం. పతంగులు, మిఠాయిల మేలు కలయికతో దీనిని నిర్వహించడం విశేషం. ఈవేడుక మూడో వార్షికోత్సవం జరుపుకోవడం సంతోషకరం. సంక్రాంతి కళ ఈ వేడుకలో ఉట్టిపడుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో సంక్రాంతిని వివిధ పేర్లతో నిర్వహించుకుంటారు. ఇది రైతుల పండుగ. పూర్వం రాజులు తమ బలాన్ని చాటుకోవడానికి ఈ పండుగ నిర్వహించుకొనేవారు. 64 కళల్లో పతంగులను ఎగురవేయడం కూడా ఒక కళ. భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగకు ఒక అర్థం ఉంటుంది. సంక్రాంతిలో కుటుంబం మొత్తం కలుసుకుంటుంది. ప్రభుత్వాలు పండుగలకు ప్రోత్సాహకాలను ఇవ్వడం హర్షణీయం. జీవితం అంటే బతకడమే కాదు.. సంతోషంగా బతకాలి. జీవితం అంటే పదవే కాదు.. అన్నిరకాల కళలను ఆస్వాదించాలి. మీరు అరోగ్యంగా లేకపోతే అరిసెలు తినలేరు. శారీరక శ్రమ చేయాలి.. దానితోపాటు తీపిజీవితాన్ని కోరుకోవాలి. ఇన్స్టెంట్ ఫుడ్ అంటే కాన్స్టెంట్ డిసీజ్ అని గుర్తుంచుకోవాలి. భారతీయ వంటకాలు కాలప్రవాహాన్ని తట్టుకొని నిలబడ్డాయి. భారతీయ సంస్కృతి



జీవనానికి అలవాటు పడదాం" అని వెంకయ్య నాయుడు అన్నారు. అంతకు ముందు మండలి ఛైర్మన్ స్వామిగౌడ్ మాట్లాడుతూ "తెలంగాణ, ఆంధ్ర ప్రాంతంలో ఎంతో ఘనంగా సంక్రాంతి పండుగ జరుపుకొంటాం. పంతంగుల పండుగతో హైదరాబాద్కు అంతర్జాతీ స్థాయిలో పేరు వచ్చింది. వివిధ ప్రాంతాల రుచులు ఇక్కడ కొలువుదీరడం సంతోషకరం. అందరు ఈ కార్యక్రమాన్ని వీక్షించాలి" అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ, పర్యాటక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మళ్లీ భగ్గుమంటున్న ఇంధన ధరలు

దిల్లీ: అంతర్జాతీయ మార్కెట్లలో ముడిచమురు ధరలు పెరుగుతుండటంతో దేశంలో ఇంధన ధరలు మళ్లీ భగ్గుమంటున్నాయి. వరుసగా ఐదో రోజు పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. దీంతో దేశ రాజధానిలో లీటర్ పెట్రోల్ ధర మళ్లీ రూ. 70 మార్క్‌ను దాటింది. కొత్త ఏడాదిలో ఇప్పటి వరకు మొత్తం ఆరు సార్లు ఇంధన ధరలు పెరిగాయి. ప్రధాన ఇంధన కంపెనీలు సోమవారం పెట్రోల్‌పై 37-40 పైసలు, డీజిల్‌పై 49-53పైసలు పెంచాయి. దీంతో దిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 70.13కు చేరింది. కోల్‌కతాలో రూ. 72.24, ముంబయిలో రూ. 75.77, చెన్నైలో రూ. 72.79గా ఉంది. ఇక డీజిల్ ధర దిల్లీలో రూ. 64.18, కోల్‌కతాలో రూ. 65.95, ముంబయిలో రూ. 67.18, చెన్నైలో రూ. 67.78గా ఉంది. జనవరి 7న ఒకసారి, ఆ తర్వాత జనవరి 10 నుంచి వరుసగా ఇంధన ధరలు ప్రతి రోజూ పెరుగుతూ వస్తున్నాయి.

రైలులో డోర్ వద్ద నిల్చున్న వ్యక్తిపై కర్రలతో దాడి

మేడ్చల్: ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్‌లో దొంగలు హల్‌చల్ చేశారు. కాకతీయ ప్యాసింజర్‌లో డోర్ వద్ద నిల్చున్న యువకుడిపై దుండగులు కర్రలతో దాడి చేశారు. దీంతో యువకుడు రైలు నుంచి కిందపడిపోయాడు. వెంటనే స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా ఇంత జరుగుతున్నా రైల్వే పోలీసులు కనిపించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు యువకుడి నుంచి దుండగులు సెల్‌ఫోన్‌ను అపహరించారు.

17 నుంచి తెలంగాణలో ఆటోల నిరవధిక బంద్

హైదరాబాద్ : ఆటో డ్రైవర్లపై పోలీసుల వివక్ష, వేధింపులకు వ్యతిరేకంగా ఈ నెల 17 నుంచి నగరంలో నిరవధిక బంద్ కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలంగాణ ఆటోడ్రైవర్స్ జేఏసీ కన్వీనర్ మహ్మద్ అమానుల్లాఖాన్ వెల్లడించారు. పోలీసులు నిర్వహిస్తున్న మై ఆటో ఈజ్ సేఫ్ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసు, రవాణా శాఖలకు ఆటో నిరవధిక సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటోలో ఒరిజినల్ ఆర్సీ, పర్మిట్ లేకపోతే పోలీసులు ఆటోను సీజ్ చేస్తున్నారని అన్నారు. ఆర్సీ, పర్మిట్‌లను బలవంతంగా దగ్గర పెట్టుకుంటున్న ప్రైవేట్ ఫైనాన్సియర్లపై పీడీ యాక్ట్ పెట్టి, జైలుకు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం అవసరమైన మార్గదర్శకాలను రూపొందించాలని కోరారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 20 ప్రకారం నిర్ణయించిన ఆటోమీటరు చార్జీలను నేటికీ కొనసాగిస్తున్నారని, ఆటోచార్జీలను వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. నగరంలో సరిపడా ఆటోస్టాండ్లు ఏర్పాటు చేయాలని, ఈ చలాను స్థానంలో స్పాట్ చలాను విధానం అమలుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో 17వ తేదీ నుంచి నగరంలో నిరవధిక ఆటో బంద్ పాటిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆటోడ్రైవర్స్ జేఏసీ నాయకులు ఎం.ఎ.సలీం, ఎ.సత్తిరెడ్డి, మహ్మద్ లతీఫ్, మారుతి రావు జగ్‌తాప్, మిర్జారఫతుల్లాబేగ్, మహ్మద్ ఆజీమొద్దీన్, షాకీర్‌బాయి, షాహెబ్‌ఖాన్ పాల్గొన్నారు.

భారత్, చైనా సరిహద్దుల్లో రోడ్లనిర్మాణం

కేంద్ర ప్రజాపనులశాఖ డిపిఆర్‌లకు ఆమోదం

న్యూఢిల్లీ: భారత్‌చైనా సరిహద్దు వెంబడి 44 కీలకమైన రోడ్లను నిర్మాణంచేసేందుకు భారత ప్రభుత్వం నిర్ణయించింది. పంజాబ్, రాజస్థాన్ సరిహద్దుల్లోని పాకిస్తాన్ వెంబడి 2100 కిలోమీటర్ల రోడ్లను నిరికమంచాలనినిర్ణయించింది. అలాగే భారత్ చైనా సరిహద్దు వెంబడి 44 వ్యూహాత్మక రోడ్లను నిర్మిస్తోంది. కేంద్ర ప్రజాపనులశాఖ నివేదికను అనుసరించిచూస్తే మొత్తం భారత్ చైనా వెంబడి సైనికదళాల రాకపోకలకు వీలుగా రోడ్లను నిర్మించాలని ఆదేశించిందని వెల్లడించింది. భారత్ చైనా సరిహద్దుల్లోని వాస్తవాధీన రేఖవెంబడి నాలుగువేల కిలోమీటర్ల నిడివిపొడవునా రోడ్లనిర్మాణంచేయాల్సి ఉంటుంది. ఈ రెండుదేశాలమధ్య జమ్ముకాశ్మీర్, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలున్నాయి. భారత్ సరిహద్దుల వెంబడిప్రాజెక్టుల నిర్మాణానికి చైనా ప్రాధాన్యం ఇస్తుండటంతో భారత్ కూడా అందుకు ధీటుగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. డోక్లాం ట్రైజంక్షన్‌వద్ద 2017లో 73 రోజులపాటు సైనికప్రతిష్టంభన తర్వాత ఆప్రాంతంలోరోడ్లనిర్మాణం



చేపడుతోంది. అదే ఏడాది ఆగస్టు 28వ తేదీ ప్రతిష్టంభనకు తెరపడింది. చైనా రోడ్లనిర్మాణాన్ని నిలిపివేస్తామని అంగీకరించడంతో భారత్ తన సైనిక బలగాలనుసైతం ఉపసంహరించుకుంది. 44 వ్యూహాత్మక రోడ్ల నిర్మాణానికి సుమారు రూ.21వేల కోట్లు ఖర్చవుతుందని వెల్లడించారు. ఐదురాష్ట్రాల పరిధిలో ఈరోడ్లు నిర్మించాల్సిఉంది. జమ్ముకాశ్మీర్, హిమాచల్‌రపదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లోని సరిహద్దుల్లో భారీప్రాజెక్టును చేపడుతోంది. మొత్తవం సమగ్ర నివేదికలను పరిశీలిస్తే రూ. 21,040 కోట్ల ఖర్చవుతుంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన రక్షణవ్యవహారాలకమిటీ ఈ నివేదికలకు ఆమోదం తెలిపింది. మరో 5400 కోట్ల వ్యయంతో రాజస్థాన్, పంజాబ్‌ల వెంబడి ఉన్న ఇండోపాకిస్తాన్ సరిహద్దు వెంబడి రోడ్లనిర్మాణం చేపడుతున్నది.

రాజస్థాన్‌లో మొత్తం 533 కిలోమీటర్లమేర చిన్నరోడ్లు, 482 కిలోమీటర్లమేర తారురోడ్లు నిర్మిస్తున్నారు. ఇందుకు రూ.3700 కోట్లు ఖర్చుచేస్తున్నారు. అలాగే పంజాబ్‌లోరోడ్లనిర్మాణానికి 1750 కోట్లు ఖర్చు అవు తుంది. భారత్ సరిహద్దు నాలుగురాష్ట్రాలగుండా వెళుతోంది. జమ్ము కాశ్మీర్ 1225 కిలోమీటర్లు, వాస్తవాధీనరేఖ 740 కిలోమీటర్లు, రాజస్థాన్ 1037 కిలోమీటర్లు, పంజాబ్ 553 కిలోమీటర్లు, గుజరాత్ 508 కిలోమీటర్లమేర సరిహద్దు నిలిచింది.



ముగిసిన జయంతి యువజనోత్సవాలు

పేదలకు దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛందసేవా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన స్వామి వివేకనందుని 156వ జయంతి, యువజనోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ ముగింపు ఉత్సవాల్లో భాగంగా వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదలకు వస్త్రాలు, దుప్పట్లు పంపిణీచేసారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివేకానందుని జీవిత చరిత్ర, సేవాసంస్థ ఆశ్రమంపై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. పేదల అభ్యున్నతికి కృషి జేస్తున్న డిఎస్. అగర్వాల్, ఎం.ఎస్.ఎన్.పాత్రుడు , ఎంఎస్ హక్కులను ఘనంగా సన్మానించారు. ఈ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవ్, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, వైసీపీనాయకులు కోలా గురువులు, ప్రముఖ సంఘసేవకులు జహీర్ అహ్మద్, లీడర్ దినపత్రిక ఎడిటర్ వివి రమణమూర్తి, కళా ఆసుపత్రి అధినేత రమణమూర్తి, సీనియర్ పాత్రికేయులు శివశంకర్, వైసీపీ నాయకులు రవీంద్రభరత్, ఇల్లారాజు, ప్రముఖ న్యాయవాది చింతపల్లి పోతురాజు తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అప్పన్న ఆలయంలో సంక్రాంతి సంబరాలు

పల్లెటూరు వాతావరణంతో కలకళలాడుతున్న సింహగిరి

వేలాదిగా తరలివొచ్చిన భక్తులు







సింహాచలం, న్యూస్‌లీడర్ : సింహగిరిపై పల్లెటూరు వాతావరణం ఉట్టిపడేలా అద్భుతంగా సంక్రాంతి సంబరాలు జరిపారు. కేంద్ర మాజీ మంత్రి, ఎమ్.పి. అశోక్ గజపతి రాజు దంపతులు కొబ్బరికాయకొట్టి భోగి మంటను ప్రారంభించారు. మానవుడిగా పుట్టినందుకు సృష్టిని మనం కాపాడుతూ, ఆ ఫలాలను అనుభవించాలని సంక్రాంతి సంబరాలలో కేంద్ర మాజీ మంత్రి అశోక్ పేర్కొన్నారు. అదేవిధంగా మనభావితరాలకు ఇటువంటి సంస్కృతి, సంప్రదాయాలను అందించాలన్నారు. అప్పన్న దర్శనం చేసుకోవడం, ఈ సంక్రాంతి సంబరాలలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. అప్పన్న సంక్రాంతి సంబరాలలో మంత్రి గంటా శ్రీనివాసరావుతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.







అనకాపల్లి మండలం కొప్పాకలో భోగిమంటలు నిర్వహించారు

భోగి వేడుకలను కనుల పండువగా నిర్వహించారు. కుటుంబాలు కలిసి ఒకే చోట పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి ఆడిపాడారు. పతంగులు ఎగురవేస్తూ సందడిగా గడిపారు. రంగవల్లికలు, భోగి మంటలతో ఆనందోత్సాహాల మధ్య వేడుకను నిర్వహించుకున్నారు.



అరకులో చిన్నారుల భోగిమంట

కొలువు దీరిన బొమ్మలు

ఘనంగా చిన్నారులకు భోగిపళ్ల సంబరం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీగాయత్రీ వెల్ఫేర్ అండ్ కల్చరల్ యూత్ అసోసియేషన్, ప్రకృతి చికిత్సాలయం మహారాణిపేట ఆధ్వర్యంలో బొమ్మలకొలువు ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. భోగి పండుగ సందర్భంగా చిన్నారులకు భోగి పళ్లు పోయడం హర్షణీయమన్నారు. భారతదేశంప్రాచీన సంస్కృతి సంప్రదాయాలకు నిలయ మన్నారు. భోగిపళ్లు పోయడం ద్వారా చిన్నారుల ఆరోగ్యం నిలకడగా ఉంటూ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. లక్ష్మీనారాయణ, జాతీయ అవార్డు గ్రహీత ఆర్.రవికుమార్, డాక్టర్ శ్రీలక్ష్మి, మహేష్, జెఎస్ఎ మౌనిక, చాతుర్య, జి.మైథలి, దుతి, కాత్య, రక్షిత్, స్వాతంత్ర్య సమరయోధురాలు రూపాకుల విశాలక్షి, వాసంతిదేవి, రమణ,శ్రీహరి, ప్రభావతి, కళ్యాణి, ఎస్వీఆర్ శాస్త్రి , సత్య శ్రీనివాస్, మెలోడి రాధాకృష్ణ, రాజేష్, జీలకర్ర రమణ, లలిత అదిక సంఖ్యలో చిన్నారులు పాల్గొని భోగిపళ్లు పోయించుకున్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. సంక్రాంతి

అందరూ సంతోషంగా జరుపుకోవాలి : మాజీ మంత్రి దాడి వీరభద్రరావు



అనకాపల్లి, న్యూస్‌లీడర్ : ఈ సంక్రాంతి సంబరాలను అందరూ ఉత్సాహంగా, సంతోషంగా జరుపుకోవాలని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కోరారు. ఈ మేరకు కశింకోట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాడి అభిమానులు భోగి పర్వదినం సందర్భంగా దాడి వీరభద్రరావును, విశాఖ రైతు సమాఖ్య అధ్యక్షులు దాడిరత్నాకర్, దాడి జయవీర్‌లను గవరపాలెంలోగల వారి నివాసంలో కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వారికి బెల్లం, చెరకులు, కొత్త ధాన్యం అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వేగి తారకేశ్వరరావు, భీశెట్టి అప్పారావు, దోకుల నాగు, యల్లపు గంగరాజు, పోతల గంగరాజు, కంచిపాటి కృష్ణఅప్పారావు, కంచిపాటి రాజు, నక్కా పైడికొండ, పెంటకోట రాజు, దోకుల ఆదినారాయణ, చామంతుల పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**